# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 12, అక్టోబర్ 2024 16 పేజీలు


## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న హైకోర్టు జడ్జి




మల్యాల, ప్రభాత వార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శుక్రవారం హైకోర్టు జడ్జి కార్తీక్ దర్శించుకున్నారు.

# నేడు విజయదశమి

### ఆధర్మంపై ధర్మం సాధించిన విజయం






**పెద్దపల్లి జిల్లా బ్యూరో, అక్టోబర్॥ ప్రభాతవార్త:** అసత్యంపై సత్యం సాధించిన విజయం... ఆధర్మంపై ధర్మం సాధించిన విజయం.. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి పర్వదినాన్ని జరుపుకుంటారు. దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ద పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవి నవరాత్రులు పదవ రోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధ్యాన్యత ఇచ్చే పండుగా ఈ పండుగాను నవరాత్రి , శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతీదేవికి, తరువాతి మూడు రోజులు లక్ష్మిదేవికి, తరువాతి మూడురోజులు సరస్వతీ దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యంగా శాక్తేయులు దీని ఆచరిస్తారు.బొమ్మల కొలువు పెట్టడం అనవాయితీ. ఆలయాలలో అమ్మ వారికి ఒక్కొ రోజు ఒక్కొ అలంకరం చేస్తారు. పదవ రోజు పార్వేటు ను ఘనంగా నిర్వహిస్తారు.


2 లో..


## ప్రపంచ మేటి విద్యార్థులను తయారు చేసేలా యంగ్ ఇండియా విద్యా సంస్థల ఏర్పాటు




- 4 నుంచి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన
- క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన
- డిజిటల్ స్మార్ట్ బోర్డు, కంప్యూటర్ ల్యాబ్ వంటి అత్యాధునిక సౌకర్యాల కల్పన
- వచ్చే ఏడాది దసరా నాటికి నిర్మాణాలు పూర్తి
- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి

మంథని, ప్రభాతవార్త: ప్రపంచ మేటీ విద్యార్థులను తయారు చేసేలా యంగ్ ఇండియా విద్యా సంస్థలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు.










# నేడు విజయదశమి

మొదటి పేజి తరువాయి...

ముఖ్యంగా శాక్తేయులు దీని ఆచరిస్తారు.బొమ్మల కొలువు పెట్టడం అనవాయితీ.ఆలయాలలో అమ్మ వారికి ఒక్కో రోజు ఒక్కో అలంకరం చేస్తారు.పదవ రోజు పార్వేటు ను ఘనంగా నిర్వహిస్తారు.దసరా పండుగాను విజయదశమి నాడు జరుపుతారు.తెలుగు ప్రజలు దసరాను పది రోజులు జరుపుతారు.ముందు నవరాత్రులు దుర్గా పూజలు చేస్తారు.తెలంగాణలో ఈ తొమ్మిది రోజులు అమావాస్య నుంచి నవమి వరకు బతుకమ్మ ఆడుతారు.విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణునిపై గెలిచిన సందర్భమే కాక పాండవులు వానవాసం వెళ్ళుతూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు .ఈ సందర్భంగా రావణ వధ,జమ్మి ఆకుల పూజ చేయడం రీవాజు.జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భంగా పదవ రోజు ప్రజలంతా సంతోషంతో పండుగ జరుపుకున్నారు ,అదే విజయ దశమి.శమీచెట్టు కు పూజ దసరా రోజు విశేషంగా జమ్మి చెట్టును పూజించడం లక్ష్మి ప్రదమని పురాణలు చెబుతున్నాయి.శమీ వృక్షం సువర్ణ వర్షం కురిపిస్తుందని శాస్త్రం చెబుతుంది.విజయదశమి రోజున పూజలు అందుకున్న జమ్మి చెట్టు ఆకులను ఇంటోని పూజల స్థలంలో ధనస్థలం ,నగదు పెట్టల్లో ఉంచుతారు.పరమ శివునికి ,జగన్మాత దుర్గా దేవికి ,సిద్ది ప్రదాత వినాయకునికి శమీ పత్రి సమర్పించే ఆచారం ఆనాదిగా వస్తుంది.పూర్వ ్వం జమ్మి చెట్టు కాడల రాపిడి ద్వారా సృష్టించిన అగ్నితోనే యజ్ఞ యాగాదుల క్రతువులు నిర్వహించే వారు .ఇవాల్టికి దేశంలోని వివిధ ప్రాంతాల్లో శమీ వృక్షంలో అగ్ని ఉంటుందనే విశ్వాసం ఏర్పాడింది.శమీ అంటే పాపాల్ని నశింపజేస్తుందని భక్తుల నమ్మకం.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న హైకోర్టు జడ్జి



మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జడ్జీకి స్వామివారి తీర్ధ ప్రసాదాలను అందించి సత్కరించారు. ఆలయ ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు హరిహరనాథ్, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రపంచ మేటీ విద్యార్థులను తయారు చేసేలా యంగ్ ఇండియా విద్యా సంస్థల ఏర్పాటు





మొదటి పేజి తరువాయి...

శుక్రవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మండలంలోని అడవీ సోమనపల్లి గ్రామంలో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మార్పు తీసుకు వస్తానని ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు చేస్తున్నామని అన్నారు. గ్యారెంటీ పథకాలలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల సబ్సిడీ సిలిండర్, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం వచ్చే నెల నుంచి ప్రారంభిస్తామని అన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించేందుకు సిఎం రేవంత రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్యాబినేట్ సహచరులు ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థల క్రితం ప్రభుత్వం మొదటి విడతలో 28 పాఠశాలలను మంజూరు చేసిందని, మానేరు నది ఒడ్డున ఉన్న అడవీ సోమనపల్లి గ్రామంలో యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించిన డీఎస్సీ నియామకం అంశాన్ని రికార్డు సమయంలో ప్రజా ప్రభుత్వం పూర్తి చేసి, ఇటీవల ముఖ్యమంత్రి చేతుల మీదుగా 11వేలకు పైగా నూతన టీచర్లను నియమించడం జరిగిందని అన్నారు. ఇదే గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ అనే యువకుడికి ఎస్‌జిటి ఉద్యోగం లభించిందని అన్నారు. గడిచిన 10 ఏళ్లలో పెండింగ్ ఉన్న టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని, విద్యా శాఖను మెరుగు పరిచేందుకు కమిషన్ ఏర్పాటు చేశామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, అన్ని వసతులతో కుల, మత బేధాలు లేకుండా మన విద్యార్థులకు విద్యా బోధన అందించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థను మంజూరు చేస్తుందని, 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వంటి అన్ని రంగాల విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదివేలా ఈ విద్యా సంస్థ ఉంటుందని అన్నారు. అనంతరం మంత్రి గౌడ కులస్తులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలని ప్రభుత్వం నిర్ణయించి, ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పిల్లలకు అవసరమైన వసతులతో కూడిన రెసిడెన్షియల్ విద్యా సంస్థ ఆశించిన స్థాయిలో లేవని గమనించిన ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని, ముందస్తుగా 28 నియోజక వర్గాలలో నేడు శంకుస్థాపన చేయడం జరుగుతుందని, జిల్లాలో మంథని నియోజక వర్గంలోని అడవీ సోమనపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థ మంజూరు కావడం జరిగిందని అన్నారు. నాణ్యతతో కూడిన భవన నిర్మాణ వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ, ఆర్అండ్‌బి ఈఈ భావ్‌సింగ్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులున్నారు.

## విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** విజయదశమి సందర్భంగా అమ్మవారు అందరికీ విజయం కలిగించాలని కోరుతూ శ్రీకళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో ఆయుధ పూజ నిర్వహించారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీకళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రోత్సవాలలో భాగంగా విజయదశమిని పురస్కరించుకొని హిందూ యువత విదర్మీయా శక్తులను ఎదుర్కొవడానికి సదా సర్వదా సిద్దంగా ఉండాలని కోరుకుంటూ శౌర్యానికి ప్రతీకగా ఆయుధ పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విజయం సిద్దించాలని అమ్మవారిని కోరుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా సహాకార్యదర్శి బెజ్జంకి సుభాష్,జిల్లా గోరక్ష ప్రముఖ్ ఆడెపు నరేష్,మండల అధ్యక్షుడు కుంభాకర్ అరుణ్,మండల ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్‌యాదవ్,మండల భజరంగ్‌దళ్ కన్వీనర్ ఎనగందుల రమేష్,కో కన్వీనర్ భీమ జలపతి,కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయానికి లక్ష రూపాయలు అందజేత

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో దుర్గామాత ఆలయానికి లక్ష రూపాయల నగదు అందజేత.శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన తాండ్ర ప్రసన్న,ఆత్మ చరణ్‌రావు,వారి కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆభరణాలకు అవసరమైనటువంటి లక్ష రూపాయల విలువ గల వెండిని ఆలయ,ఉత్సవ కమిటీ,దీక్ష స్వాముల బృందానికి అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాతలకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించి శేషవస్త్రంతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.అమ్మవారి కృపా కటాక్షాలు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.



## మన్నెగూడెం గ్రామంలో ఘనంగా వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

**భీమారం,ప్రభాతవార్త :** భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో దసరా పండుగని పురస్కరించుకొని వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు గత 9 రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు.స్వామివారిని రథంపై ఉంచి పురవీధుల గుండా అలాగే గ్రామంలోని రోజుకు ఒకవాడ చొప్పున 9 రోజులుగా ఊరేగించగా గ్రామంలోని మహిళలు స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు.స్వామి వారి రథం వెంట ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీరాజరాజేశ్వర అలంకరణలో అమ్మవారు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గొల్లపల్లి మండలంలోని భీమ్‌రాజ్‌పల్లి,చిల్వాకోడూర్‌లోని శ్రీఅభయాంజనేయస్వామి, శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాల ఆవరణలో కొలువైన శ్రీదుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీరాజరాజేశ్వర అలంకరణలో దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా చిల్వాకోడూర్‌లో కుంకుమ పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందించారు.ఈ కార్యక్రమంలో పూజారులు బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యులు, గణేష్‌శర్మ,భాస్కర్‌ల కరకముల చేత పూజలు చేశారు.భవాని భక్తులు,దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు,హోమం,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భవానీ దీక్ష స్వాములు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# చెరువులను తలపిస్తున్న బతుకమ్మ ఆట స్థలాలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలో ఆడబిడ్డలు ఆడుకునే వాకిట్లలోకి ఎస్సారెస్పీ కెనాల్ నీళ్ల ప్రవాహం వరదలాగా వచ్చి బతుకమ్మ బావులన్నీ నీటితో నిండిపోయి చెరువులాగా తలపిస్తుందని కండ్లపల్లి గ్రామస్తులు తెలిపారు. వివరాల్లోకి వెళితే గ్రామాన్ని ఆనుకొని ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ ఎప్పుడు లేని విధంగా బతుకమ్మ పండుగ సమయంలోనే కెనాల్‌లో నీటి ప్రవాహాన్ని విడవడానికి గేట్లు ఎత్తి వేయడంతో ఒక్కసారిగా ప్రవాహం ఎక్కువయి కాలువలో నీటి ప్రవాహం వెళ్లడానికి సరైన విధంగా మార్గం లేక చెత్తాచెదారంతో నిండిపోయి ఉండటం వలన కాలువలోకి వచ్చిన నీరు రోడ్డుపైకి వరదలాగా వచ్చి ఇళ్ల మధ్య వాకిట్లో ప్రవాహం లాగా మారి బురదమయంగా మారిందని తెలిపారు. తమ బతుకమ్మ పండుగ ఆడుకునే విషయం తెలిసి కూడా అధికారులు నీటిని ఈ విధంగా విడుదల చేయడం ఎంటి అని ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులను మహిళలు ఆగ్రహిస్తున్నారు. గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గంగాదారి సంతోష్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ కెనాల్ నీరు వరద గ్రామంలోకి వస్తున్న విషయం ఇరిగేషన్ అధికారులకు మోరపెట్టకుండా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని దీని వలన ఎంతో సంతోషంగా జరుపుకోవాలని ఈ బురద నీటిలో ఎలా జరుపుకోవాలి అని వాపోయారు. అధికారుల ఇంతటి నిర్లక్ష్యం తగదని గ్రామస్తులు, మహిళలు ఆగ్రహంతో పేర్కొన్నారు. గ్రామానికి సంబంధించిన పండుగ సమయాల్లో కూడా అధికారులు విషయాన్ని తెలిపిన పెడచెవిన పెట్టడం ఏంటని వాపోయారు.

## జయప్రకాష్ నారాయణ జయంతి వేడుకలు నిర్వహించిన భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



భారత్ సురక్ష సమితి జగిత్యాల ఆధ్వర్యంలో జయప్రకాష్ నారాయణ జయంతిని పురస్కరించుకొని స్థానిక తహశీల్ చౌరస్తాలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారత్‌సురక్ష సమితి సభ్యులు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి సభ్యులు మాట్లాడుతూ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన జయప్రకాష్ నారాయణ మహా నాయకులను ఏకంచేసి జనాత పార్టీని గెలిపించారని అన్నారు. ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా అలాగే ఎమర్జెన్సీ సమయంలో జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో పోరాటం చేశామని 75,77 సంవత్సరంలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేశామని అందుకుగాను ఈ రోజు జయప్రకాష్ జయంతిని జరుపుకుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు, పుప్పాల సత్యనారా యణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్, వేముల పోచమల్లు, కొత్తకొండ బాలయ్య, తుణికి అంజన్న, గాధసు భూమయ్య, నారేందుల శ్రీనివాస్, మడిషెట్టి మల్లేశం, రాజేశ్వర్‌రావు, లక్ష్మరెడ్డి, వొద్దెపల్లి మురళి, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో అవకతవకలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ఉపాధి పథకం నిరుపేద కూలీలకు లబ్దిచేకూరడం తో పాటు సంబంధిత అధికారులకు కూడా లబ్ది చెందుతున్నట్లు సమాచారం. ఉపాధి హామీ అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని జగిత్యాల మండలం పలు గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం నుండి మంజూరయ్యే తట్టలు పారలు ఉపాధి కూలీలకు ఇవ్వకుండా పక్కదోవ పట్టిస్తున్నారు. హాజరైన కూలీల కంటే ఎక్కువ హాజరు శాతం అధికార రికార్డులు చూపించి ప్రభుత్వం నుండి వచ్చే ఉపాధి హామీ పథకం అధికారులు ఎటువంటి ఉపాధి హామీ పథకం అధికారులు ఎటువంటి ఉపాధి హామీ పథకానికి హాజరుకాని తమకు సానుకూలంగా వ్యవహరించే వ్యక్తులను ఎంచుకొని పనికి హాజరు కాకుండానే హాజరైనట్లు చూపించి వారి అకౌంట్లో ప్రభుత్వం ఇచ్చే డబ్బులు జమ అయిన తర్వాత స్వాహా చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఈ వ్యవహారంపై ఉపాధి హామీ కూలీలు సంబంధిత అదికారులను ప్రశ్నించగా వారిని అనేక రకాలుగా ఇబ్బంది గురి చేస్తున్నారు. అధికారుల తీరుతో ఆక్రోషం వ్యక్తపరుస్తున్నారు. అవకతవకలు జరుగుతున్నాయని తెలిసిన ఉపాది కూలీలు తమ పనికి ఆటంకం ఏర్పరిచి ఇబ్బంది పెడతారు అనే ఉద్దేశ్యంతో ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి జగిత్యాల జిల్లా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం అవకతవకలు పరిశీలించాల్సిందిగా గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు. వీటిపై సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## కొనుగోలు కేంద్రాలు లేనట్టేనా..?

### -అయోమయంలో మొక్కజొన్న పంట రైతులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులు గురవుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో అయోమయ పరిస్థితి మొక్కజొన్న రైతులలో నెలకొంది. పంట చేతికి వచ్చినప్పటికీ ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వం స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. కాగా జిల్లా చుట్టుప్రక్క గ్రామాలలో ప్రస్తుత వానాకాలం సీజన్లో 54086 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగుచేశారు. ప్రభుత్వం స్పందించి మొక్కజొన్న కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని రైతులు కోరుకుంటున్నారు.

## నిషేధిత గుడుంబా అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

భీమారం,ప్రభాతవార్త :

భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన జంగిలి నర్సయ్య అను వ్యక్తి ప్రభుత్వ నిషేధిత గుడుంబాను అక్రమంగా తన ఇంటి వద్ద అమ్ముతుండగా పక్క సమాచారం మేరకు మేడిపల్లి ఎస్సై జి.శ్యాంరాజ్ సిబ్బందితో పాటు అతడు ఇంటి వద్ద రైడ్‌చేసి ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడమైంది. ఎస్సై జి.శ్యాం రాజ్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా వ్యక్తులు గుడుంబాను అమ్మినట్లయితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడుతుందని అన్నారు.

## బాలాజిపేటలో బతుకమ్మ విగ్రహం ఏర్పాటు

బయ్యారం, అక్టోబర్11, ప్రభాతవార్త:

మండలంలోని బాలాజిపేట గ్రామంలో పెద్దమ్మతల్లి దేవాలయం సమీపంలోని వరదయ్య కుంట చెరువుకట్ట వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బయ్యారం ఎస్సై తిరుపతి బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బతుకమ్మ తల్లి తెలంగాణ ప్రజలందరి ఆరాధ్య దైవం అన్నారు. మహిళలకు ప్రత్యేకమైన పండగు బతుకమ్మ అని ఇది తెలంగాణ సంస్కృతికి ప్రతీక అన్నారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో తోకల వెంకన్న, వీరన్న, యాకాంబ్రం, సురేష్, రమేష్, వేణు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యభిచార నిర్వహకుడి అరెస్ట్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో అయ్యప్ప కాలనీ ఎదురుగా మెయిన్ రోడ్డు పక్కన ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం మేరకు వేములవాడ పట్టణ పోలీసులు ఆ ఇంటిపై రైడ్ చేయగా, వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఒక మహిళతో మల్లె రత్నయ్య అనే వ్యక్తి అతని ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తూ పట్టుబడ్డాడు. కండోమ్ ప్యాకెట్లు, బెడ్ షీట్లు, 2వేల రూపాయల నగదు సీజ్ చేయడం జరిగింది. రత్నయ్య స్వస్థలం నెల్లూరు జిల్లా కాగా, వెస్ట్ బెంగాల్‌ఉ చెందిన మహళను నెల్లూరుకు రప్పించి, అక్కడి నుంచి వేములవాడకు తీసుకు వచ్చి ఇక్కడ విటులను రప్పించి డబ్బులు సంపాదిస్తున్నట్లుగా విచారణలో ఒప్పుకోవడం జరిగింది. మహిళను సఖీ సెంటర్‌కు తరలించి, వ్యభిచారం నిర్వహిస్తున్న రత్నయ్యపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. పవిత్రమైన దేవాలయం ఉన్న వేములవాడ పట్టణంలో ఇట్లాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే వాళ్లపై పిడి యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుందని, ఎట్టి పరిస్థితిలో ఇట్లాంటి అశ్లీల కార్యక్రమాలను సహించేది లేదని, వేములవాడ పవిత్రతను కాపాడటంలో పట్టణ ప్రజలందరూ ఇలాంటి అశ్లీల కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే పోలీసులకు వెంటనే తెలుపగలరని వేములవాడ పట్టణ ఇన్‌ఛార్జి సిఐ శ్రీనివాస్ కోరారు.

## జాబితాపూర్ దాడిలో గాయాలపాలైన మహిళ పరిస్థితి విషమం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్‌కు చెందిన లింగారెడ్డి లక్ష్మారెడ్డికి రెండు కుటుంబాల మద్య భూతగాదాల్లో లింగారెడ్డి కుటుంబం గాయపడిన సంగతి తెలిసిందే. లింగారెడ్డి భార్య అరుణ పరిస్థితి విషమంగా మారింది. చేతి విరగడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా సిమెంట్ పట్టివేసి వైద్యాధికారులు తలలో అయిన గాయానికి స్కానింగ్ చేయగా మెదడులో బ్లడ్ క్లాట్ అయినట్టు గుర్తించారు. చేతివేలి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. రెండు రోజుల తర్వాత మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లాల్సిందిగా వైద్య సిబ్బంది సూచించారు. హాస్పిటల్‌లో స్కానింగ్ చేయగా చేతి ఎముక విరగడం తలలో రక్తం గడ్డ కట్టినట్లు చేతి వేలు ఆపరేషన్ చేయించుకోవాల్సిందిగా వైద్య సిబ్బంది సూచించారు. పరిస్థితి విషమంగా మారిందని వైద్యులు తెలియజేశారు.

## ఆర్థిక ఇబ్బందుతో యువ రైతు ఆత్మహత్య

గొల్లపల్లి,ప్రభాతవార్త :



ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి రైతు ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గొల్లపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర సతీష్ తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట కాలనీకి చెందిన రైతు గడ్డం జలేంధర్‌రెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడని ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈనెల 9వ తేదినర గడ్డిమందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు జగిత్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తీసుకెళ్లాలని సూచించారు. కరీంనగర్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడని భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


**డాక్యుమెంట్ పోయినది**

నా పేరు ఎండి.సహన భర్త జాకీర్ హుస్సేన్, మండలం, గ్రామం రుద్రంగికి చెందిన వారిమి. గత సంవత్సరం నుండి కోరుట్లలో నివాసం ఉంటున్నాము. రుద్రంగిలో గల నా ఇంటి నెంబర్ 7-63లో నా ఇల్లు ఉండగా, ఆ ఇంటి డాక్యుమెంట్ నెంబర్ 1059/2019 కలదు. అట్టి డాక్యుమెంట్ తేది: 15-08-2024న కోరుట్లలో ఎక్కడో పోవడంతో కోరుట్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాము.

**పేరు మార్పు**

గూగులావత్ రాజేష్ నాయక్ శంకులపల్లి, నాజీ 2214572 గల నా పాస్‌పోర్టులో, నాపేరు గుగులావత్ రాజేష్, పుట్టిన తేది 12/09/1975, భార్య పేరు గుగులావత్ విజయ, నాన్న పేరు గూగులావత్ మోహన్, తల్లి పేరు గుగులావత్ రాజవ్వ, గా తప్పుగా నమోదైనవి. కావున నా పేరు గుగులావత్ రాజేష్ నాయక్, పుట్టిన తేది 01/01/1976, భార్య పేరు గుగులావత్ పద్మ, నాన్న పేరు గుగులావత్ లక్ష్మణ్‌నాయక్, తల్లి పేరు గుగులోతు సంత్రి, గా పరిగణించగలరని కోరనైనది. ఇంటి నెం.2-58/1 శంకులపల్లి, జగిత్యాల మండలం, జిల్లా.

# ముస్తాభైన శ్రీ సాయిరామ ఆలయం

## 106వ పుణ్యతిథి వేడుకలకు సర్వంసిద్ధం

కోరుట్ల, ప్రభాతవార్త







తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద దేవాలయంగా ప్రసిద్ధి చెందిన కోరుట్ల పట్టణంలోని శ్రీసాయిరామ ఆలయం శ్రీసాయినాథుని 106వ పుణ్యతిథి వేడుకలు సర్వసిద్ధం అయ్యింది. ఆలయంలో ఉదయ ం 5.15గంటలకు కాగడ హారతితో ప్రారంభమై విశేష అభిషేకం, పతాకారోహణ, పుణ్యాహవచనం, కలుషాభిషేకం, విశ్వ కళ్యాణ హోమం, విశేష మధ్యాహ్నం హారతి, సంధ్యాహారతి, పల్లకి సేవా రాత్రి 8గంటలకు శేజారతితో కార్యక్రమాలు ముగుస్తాయి. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం చలువ పందిల్లు, దర్శనానికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా క్యూలైన్లు, మంచినీటి వసతి కల్పించి, లడ్డు ప్రసాదం, పులిహోర పెద్ద మొత్తంలో తయారు చేశారు. పుణ్యతిథి రోజున భక్తలకు రవాణా సౌకర్యానికూ బస్సు లు నడుపుటకు కోరుట్ల డిపో కోరామన్నారు. ఆలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా, ఆలయ ఆవరణలో ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆలయంలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు ఉచిత అన్నదానం నిర్వహించబడునని, ఈ పుణ్యతిథి వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై సాయి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఈఓ కాంతారెడ్డి తెలిపారు.

## దుర్గామాత మండపం వద్ద చండీయాగం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద స్థాపిత దేవతాపూజ, సామూహిక చండీయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, కుంకుమ పూజలు చేపట్టారు. దుర్గామాత మండపంలో అమ్మవారు సిద్ధిరాత్రి అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా, అమ్మవారిని దర్శించుకొని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. నవదుర్గా మండలి అధ్యక్షుడు కటుకం గణేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, కస్తూరీ రాజేశ్వర్, కటుకం గంగారాం, సంకు అశోక్, వేముల రాజేశం, గాజుల రమేష్, వెంకటేశం, లక్ష్మీనారాయణ, భక్తులు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## వంజరి కుల విద్యార్థులు మంచి స్థానాలకు చేరుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



వంజరి కుల విద్యార్థులు సమాజంలో విద్యకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించాలని, ఉన్నత చదువుల్లో రాణించి మంచి స్థానాలకు చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘ డైరెక్టర్ బొమ్మెల శంకర్ అన్నారు. ప్రతి స ంవత్సరం ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం పదవ తరగతి నుండి ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరి చ్చన, సే ్టట్ ర్యాంక్‌లు సాధించి విద్యార్థులకు రూ. 10వేల నగదు ప్రోత్సహకాలు అందజేస్తుంటున్నారు. 2023-24 సంవత్సరంలో జగిత్యాల జిల్లాలో జీపీఏ, స్టేట్ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను నగదు ప్రోత్సాహకాలను స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆరె శంకర్, ముస్కరి తుకారాం, రాజేందర్, సాగర్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు, తదిత్లదండ్రులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండలంలోని పలు గ్రామాలలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించిన సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి ఆధ్వర్యంలో పరిశీలించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ.. గోపాల్పూర్ గ్రామంలో ఎల్తూరి రాజేష్ రైతు దాదాపుగా మూడు ఎకరాలు నేలకొరిగి దెబ్బతిన్నదని అన్నారు. వెంటనే నష్టపోయిన రైతులకు ప్రభుత్వము ఎకరాకు లక్ష రూపాయలు అందించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్, మండల కార్యవర్గ సభ్యులు నిమ్మల మనోహర్, సిపిఐ గ్రామ కార్యదర్శి సూర మొగిలి, రైతులు కర్రె మురళి, కర్ర రమేష్, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.



## దూర్గమాతను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి

### -అమ్మవారి ఆలయంలో శాలువాతో సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో ఉన్న దుర్గ మాతను బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి దర్శించుకొని ప్రజలు సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని వెడుకున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు చిన్నపరెడ్డి సురేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించిన భక్తజన జన కమటీ మండల వ్యవస్థాపకులు శీలం ఆనీల్ కుమార్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు చిట్టి గౌడ్, పైడిపల్లి కిరణ్, గొడిశాల శ్రీనివాస్, శ్రీధర్, విక్రమ్ గౌడ్, ప్రశాంత్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి,



# కోరుట్ల వార్త



## దసరా రోజున సిరికొండలో హనుమాన్ భగధ్వజం ప్రత్యేకత

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని సిరికొండ గ్రామంలో దసరా పండుగ రోజున విజయచిహ్నాం హనుమాన్ భగధ్వజం ఎగురవేయడం ప్రత్యేక ఆచారం. విజయదశమి రోజు సాయంత్రం గ్రామ పంచాయితీ ఆవరణలో పురోహితులు పూజలు చేసి పాత ధ్వజం తీసివేసి నూతన ధ్వజంను విశ్వబ్రాహ్మణ సోదరులు ఎగురవేస్తారు. అనంతరం పాత జెండాను ముక్కలుగా చేసి కిందికి వేయగా, గ్రామస్తులు పోటీపడి మరి వాటిని అందుకొని దాచుకుంటారు. ఇట్టి వస్త్రాన్ని దేవుని గదిలో ఉంచి పూజ చేస్తే ఎలాంటి దుష్టశక్తులు ఇంట్లోకి రావని, ఆయురారోగ్యాలతో పాటూ అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని ప్రగాఢ విశ్వాసం. ఈ జెండా ఉత్సవం ముగిసిన వెంటనే గ్రామస్తులు ఊరేగింపుగా వెళ్లి జంబిగద్దె వద్ద కమ్మిచెట్టుకు పూజలు చేయడం ప్రత్యేకత.

## షమీ పూజ, సాయిబాబా ఆలయాల్లో ఏర్పాట్ల పరిశీలన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



విజయదశమి సందర్భంగా కోరుట్లలో నిర్వహించే షమీ పూజ జంబిగద్దె ప్రాంతాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు. ఇటీవల జంబి గద్దె ఆధునీకరణ కోసం రూ. 6లక్షల నిధులు మంజూరీ కాగా ప్రజలకు ఎలాంటి ఇబ ్బందులు కలుగకుండా ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. అలాలే పట్టణంలోని శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో ఆదివారం నిర్వహించే పుణ్యతిథి వేడుకల సందర్భంగా ఆలయాన్ని సందర్శించి, పలు సూచనలిచ్చారు. ఆయన వెంట పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్, కొంతం రాజం, నాయకులు ఎంబేరి నాగభూషణం, అన్నం అనీల్, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, వెంకాగౌడ్, రామచంద్రరావు తదితరులున్నారు.

## ఆంజనేయ, గరుడ వాహనాలపై శ్రీవారు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



దసరా నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో శ్రీవారు ఆంజనేయ వాహనం, స్థానిక శ్రీఅష్టలక్ష్మీ ఆలయంలో స్వామి వారు గరుడ వాహనాలపై ఊరేగారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. అష్టలక్ష్మీ ఆలయంలో లక్ష్మీకటాక్షం కొరకు నాణాలతో స్వామివారి అభిషేకం, శ్రీసూక్త లక్ష్మీహోమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన స్వామి రథోత్సవానికి మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బీర్నంది నరసింహాచారి, సముద్రాల శ్రీరామాచార్యులు, ఆలయ ఈఓ విక్రమ్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్ నర స్వయ్య, అధ్యక్షుడు బూర్గు రామాస్వామిగౌడ్, నిర్వాహకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# అమ్మవారి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి
- నవదుర్గా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని నవదుర్గా పీఠ క్షేత్రంలో దేవి శరన్నవరాత్రోత్స వాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మహాపూజ, మంత్రపుష్పం, ప్రసాద వితరణ దుర్గా అష్టమి సందర్భంగా కుమారి పూజ సుహాసిని పూజ, నవజ్యోతుల పూజ లింగార్చన బలిహారణం నిర్వహించారు. శరన్నవరాత్రోత్స వాలలో భాగంగా కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి- అహల్యా జిల్లా మాజీ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లా డుతూ అమ్మవారి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిం చారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మ వారిని కొలవడం ద్వారా సుఖసం తోషాలతో పాటు అష్టై శ్వర్యాలు లభిస్తాయన్నారు. ఎమ్మెల్సీ, మాజీ జెడ్పి చైర్‌పర్సన్ మున్సిపల్ చైర్‌పర్సన్ కుటుంబ సభ్యులకు ట్రస్ట్ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అందించి సన్మానించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం



సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించి అమ్మవారిని దర్శించు కున్నారు. వేద బ్రాహ్మ ణుల మంత్రోత్స రణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, మహిళలు, భక్తులు, కార్య నిర్వాహకు సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :



స్థానిక బైపాస్ రోడ్డు సమీపంలోని శ్రీఅష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా శుక్రవారం 9వ రోజు ఉదయం సామూహిక విష్ణుస హస్రనామ పారాయణం, స్వాములకు పంచా మృత అభిషేకం, అలంకరణ ప్రత్యేక పూజలు, పంచ హారతి జరిగింది. సాయంత్రం శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీమన్నారాయణ స్వామి శేష వాహనంపై దర్శనమిచ్చారు. మాతల కోలాటాలు, నృత్యాల మధ్య అంగరంగ వైభవంగా శేష వాహన సేవ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు డా. శశికుమార్ , డా. వందన, శ్రీవన్స్, శ్రీనికేత్, విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారని, శనివారం దసరా రోజు ప్రముఖ జ్యోతిష్య, పౌరాణిక, వేద పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల ఆచార్య కొశికచే షమీ పూజతో కార్యక్రమాలు ముగుస్తాయని కార్య నిర్వాహక సభ్యులు తెలిపారు.

# రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటు

- సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :

రతన్ టాటా మరణం మన భారతదేశానికి తీరని లోటు అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో సంతాప సభ జరిపి ఆయన ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు రతన్‌టాటా పెట్టింది పేరని, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, జంతు సంక్షేమం వంటి రంగాల్లో వారి దాతృత్వం మరువలేనిదన్నారు. అందులో ముఖ్యమైనది కరోనా కష్టకాలంలో దేశంలో కరోనా నుంచి ప్రజలు కోలుకోవడానికి రూ. 15 వేలు కోట్లు కేంద్ర ప్రభుత్వంకు అందించారని, సమాజాభివృద్ధి దిశగా చేసిన ఆ మహనీయుని జీవన ప్రయాణం భవిష్యత్ తరాలకు కూడా స్పూర్తిని అందిస్తునే ఉంటుందని సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు, నాయకులు పిసి హన్మంత్‌రెడ్డి, సింగం గంగాధర్, భాస్కర్, ఎండి యాకూబ్, దేవేందర్‌రావు, పబ్బా శివానందం, రాజీమోహన్, సతీష్‌రాజ్, మానాల కిషన్, సత్యనా రాయణ, పురుషోత్తంరావు, కన్నపూర్ సుధాకర్, పుప్పాల నర్సింగరావు, బొబ్బటి కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధిదాత్రి రూపంలో కనకదుర్గ అమ్మవారు

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :

కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న అష్టమ దుర్గా శరన్నవరాత్రోత్స వాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 9వ రోజు శుక్రవారం అమ్మవారు సిద్ధిదాత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. బాలికలకు కుమారీ పూజ, సువాసిని పూజ, సాయంత్రం పూలంగి సేవ వేద పండితులచే మాతలచే సువాసిని పూజ, దాండియా నృత్యం సప్త హారతులు నక్షత్ర హారతి, మహిళలు, భవానీ దీక్ష స్వాములతో మాతలు భక్తులతో అమ్మవారు మండపం భక్తుల కోలాహలంతో నిండిపోయింది. అనంతరం భక్తులకు అన్నప్రసాదం కల్పించారు. అనంతరం సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగిందని కనకదుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.



# గ్రామాల్లో దసరా క్రీడోత్సవాలు

గూడూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త

దసరా పర్వదినం సందర్భంగా పలు గ్రామాలు క్రీడోత్స వాలకు వేదికలుగా మారాయి. ఆయా గ్రామాల్లోని యువజన సంఘాలు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ క్రీడోత్స వాలు నిర్వహిస్తున్నారు. గూడూరులో ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే కబడ్డీ క్రీడలు నిర్వహించగా రెండు రోజుల నుండి మట్టెవాడ గ్రామంలో ఉమ్మడి జిపి స్థాయిలో కబడ్డీ, క్యారమ్స్ క్రీడలు నిర్వహిస్తునే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా దామరవంచ గ్రామంలో అక్కడి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడలు నిర్వహిస్తుండగా మండలంలోని నాయకపల్లి గ్రామంలో క్రికెట్ క్రీడోత్స వాలను ఉత్సాహభరితంగా నిర్వహిస్తున్నారు. మొత్తానికి దసరా వేడుకల నేపథ్యంలో ఆయా గ్రామాల్లోని క్రీడా మైదానాల్లో యువకుల సందడి కొనసాగుతోంది.

# టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన సతీష్‌గౌడ్

గూడూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త

తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు పలు సూచనలు చేసారని సతీష్‌గౌడ్ తెలిపారు.

# జగిత్యాల వార్త

# తహశీల్దార్ల బదిలీలకు ఆదేశాలు

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సుధూర ప్రాంతాలకు బదిలీ అయిన తహశీల్దార్లను తిరిగి పూర్వ జిల్లాలకు బదిలీ చేసేందుకు అవ్వస్లు పంపించాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సిసిఎల్ఎ నవీన్ మిట్టల్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంపై జిల్లా ట్రెసా అధ్యక్షుడు ఎండి వకీల్ ప్రధాన కార్యదర్శి నవీన్, కోశాధికారి కృష్ణ, మాజీ ట్రెసా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిసిఎల్ ఎ. నవీన్ మిట్టల్, బదిలీలకు కృషి చేసిన ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీంధర్‌రెడ్డికి, ప్రధాన కార్యదర్శి గౌతంకుమార్‌లకు ట్రెసా జిల్లా కార్యవర్గం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందని పలువురికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో పంపిణీ చేశారు. సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా చెక్కులు పొందినవారు కోల రమాదేవికి 32000 కోట బుచ్చిరాజంకు రూపాయలు 29500, మ్యాదలక్ష్మికి 21000 రూ. కోట మల్లవ్వకు 20 వేలు, మంద లలితకు 18 వేలు, గాజుల సాయికృష్ణకు 13 వేలు మొత్తం రూపాయలు 1,33,500 రూపాయలు సహాయంగా కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి మండల ప్రచార అధ్యక్షులు గుడిసె జితేందర్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. కష్టకాలంలో తమకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయంగా పొందుటకు కృషి చేసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి, జితేందర్‌యాదవ్‌కు చెక్కులు పొందినవారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిపిలు, మాజీ ఎంపిటిసిలు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ ఆధ్వర్యంలో రతన్ టాటాకు ఘన నివాళులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో వాకర్స్ ఆధ్వర్యంలో రతన్‌టాటాకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. వారు చేసిన సేవలు దేశానికి మరువలేనిదని కోట్లాది కుటుంబాల్లో ఆధారం కల్పించిన మహోన్నత వ్యక్తి, కరోనా సమయంలో కోట్లాది రూపాయలు గవర్నమెంట్ ఇచ్చి ఆదుకున్న దీశాలి వారికి పద్మశ్రీ అవార్డు ఇచ్చి సత్కరించాలని వాకర్ అసోసియేషన్ సభ్యులు గవర్నమెంట్‌ను కోరనైనది ఇట్టి కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శి గౌతంరెడ్డి, టివి సూర్యం, అనుమల్ల దేవయ్య, మన్యం రవికుమార్, సూర్య ప్రసాద్‌రావు, వెంకన్న, యాళ్ల భాస్కర్‌రెడ్డి, సిపెల్లి రవి, విట్టలయ్య, కనపర్తి నాగభూషణం, గుండేటి రవి, ధరన్‌బాబు, శ్యాంసుంధర్, గంప ప్రసాద్, ముదిగంటి సధాశివరెడ్డి, మల్లికార్జున్, ఎలుగందుల సుధాకర్, సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# శివాలయం నిర్మాణానికి భూమిపూజ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

మండలంలోని వేములకుర్తి గ్రామంలోని గోదావరి నదీతీరంలోని మడుగు ప్రాంతంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శివాలయం ఏర్పాటు కోసం శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ కార్యక్రమం చేసి పనులను ప్రారంభించారు. గోదావరి నదికి వచ్చే భక్తుల సౌకర్యం శివాలయం తదితర దేవతామూర్తులను ప్రతిష్టింపజేయనున్నట్లు అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెల్లి గంగారెడ్డి, నాయకులు సున్నం సత్యం, దేశెట్టి రాజారెడ్డి, పెంట లింబాద్రి అసతి పెద్ద రాజం, రాధారపు దేవదాస్, నాంపల్లి వెంకటాద్రి, మాలేపు శ్రీనివాస్, దొనికెన రాజేష్, కోటగిరి వెంకటస్వామి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు బర్మ మల్లయ్య, ఉపాధ్యక్షుడు గోడిల భూ మేష్ గౌడ్, కోశాధికారి పుప్పాల నరేందర్, రాపర్తి దేవేందర్, కమిటీ సభ్యులు అంకతి రాజన్న, ఎస్కిల శ్రీనివాస్, నూనే సంతోష్, రాధారపు లింగం, గుడ్ల రాజేందర్, అర్చకులు మంత్రరాజం



శ్రీనివాసచార్యులు, మంత్రరాజం జానకి రామకృష్ణ చార్యులు మంత్రరాజం అరవింద్ కుష్ణచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాకట్టు బంగారం ఇప్పించాలని బాధితుల ఆందోళన

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలోని ఓ వ్యాపారి వద్ద బంగారు అభరణాలు తాకట్టు పెట్టి నగదు అప్పుగా తీసుకోగా.. నగదు చెల్లిస్తాం..బంగారం అభరణాలు ఇప్పించాలని మెట్‌పల్లిలో శుక్రవారం బాధితులు ఆందోళనకు దిగారు. పట్టణంలోని ఓ జ్యువెలరి వ్యాపారి వద్ద కొందరు బంగారం తాకట్టు పెట్టి వడ్డీకి అప్పులు తీసుకోగా డబ్బులు తిరిగి చెల్లిస్తామని, తమ బంగారం తమకు ఇవ్వాలని కొన్ని రోజులుగా బాధితులు వ్యాపారిని కోరుతున్నారు. శుక్రవారం మరోమారు ఆభరణాల విషయం అడుగగా.. తాను ఇంకొకరి వద్ద బంగారం తాకట్టుపెట్టి డబ్బులు తెచ్చానని చెప్పాడు. దీంతో బాధితులు సదరు వ్యాపారితో కలిసి ఆ వ్యక్తి ఇంటి వెళ్ళారు. జ్యువెలర్స్ వ్యాపారి తనకు ఇవ్వాల్సిన డబ్బులు మొత్తం చెల్లిస్తేనే అభరణాలు ఇస్తానని సదరు వ్యక్తి చెప్పినట్లు బాధితులు వాపోయారు. తమ ఆభరణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అక్కడే వ్యాపారి ఇంటి ముందు జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పోలీసులు అక్కడకు చేరుకొని బాధితులతో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు.

## త్రిశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి మహిళలు ఒడి బియ్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిత్యహోమం, అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో, శాకంబరిగా అమ్మవారి అలంకరణ ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## బతుకమ్మ పండుగకు బహుమతులు అందజేత

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండలంలోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన అంబాల రాజు ఆధ్వర్యంలో గ్రామంలో బతుకమ్మ పండుగ రోజున మహిళా మణులకు ప్రత్యేక బహుమతులను క్యాష్ రూపంలో అందించినట్లు రాజు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన గ్రామపంచాయతీ కార్యదర్శి గబ్బెట స్వామి అధ్యక్షతన ప్రజలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గబ్బెట స్వామి మాట్లాడుతూ.. బతుకమ్మను పేర్చే విధానంలో మంచి కనబర్చినందుకు మొదటి బహుమతిగా అంబాల అనిత మొదటి బహుమతిగా రూ.1016, రెండవ బహుమతిగా కోరే లావణ్య రూ.716, మూడవ బహుమతిగా కోరే రమా రూ.516తో పాటు కన్సోలేషన్ ప్రైజులు కూడా ఇచ్చినట్లు వారు తెలిపారు. అంబాల రాజు మాట్లాడుతూ.. ఈ బహుమతులు గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో జడ్జిలుగా నిర్వహించి సెలెక్ట్ కమిటీల ద్వారా ఏర్పాటు చేసి బహుమతులను అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సందెల నరేష్, ఉపాధ్యక్షులు గొర్రె శ్రీకాంత్, సాతూరి నరేష్, రంజిత్, మధు, కోరే రవీందర్, గొర్రె కృష్ణకర్, తిరుపతి, నరసయ్య, దసరా పోచయ్య తదితర గ్రామస్తులు పాల్గొనగా ప్రజలను చూసిన మహిళా మనలో సంతోషం వ్యక్తం చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఏర్పాటు చేయాలని మహిళా మనులు తెలిపారు.

## ప్రజల్లో ఐక్యతకు కృషి చేయాలి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



దసరా పండగ వేళ మెట్‌పల్లి డివిజన్ పరిధిలో ప్రజలు అందరూ కలిసి మెలిసి వుంటూ ఐక్యతకు కృషి చేయాలని, సంవత్సర కాలంలో వారి కుటుంబ సభ్యులతో సుఖసంతోషంగా ఉండాలని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో యువకులకు, విద్యార్థులకు, ప్రజాప్రతినిధులకు విజయానికి సంకేతంగా జరుపుకునే జయదశమి శుభాకాంక్షలు సీఐ తెలియజేశారు.

## వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు

### -విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

పర్వతగిరి, అక్టోబర్ 11, ప్రభాతవార్త




వృత్తివిద్యా కోర్సుల ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు దక్కే అవకాశం ఉంటుందని విద్యార్థులు విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలనే ఆలోచనలతో మోడల్ స్కూల్ వృత్తివిద్య ఉపాధ్యాయులు ఆకులపెల్లి ప్రశాంత్, తెలిపారు. పర్వతగిరి మోడల్ స్కూల్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి ఇంచార్జ్ భవాని అనుమతితో ఈ కార్యక్రమం మొదలు పెట్టినట్లు ఆకులపల్లి ప్రశాంత్ తెలిపారు. 10 రోజుల పాటు విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్‌షిప్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు ఇందులో భాగంగానే తిరుమల ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్‌లో ఫ్లెక్సీ ప్రింగింగ్ ఫోటోషాప్ అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన ఆరుగురు ఒకేషనల్ విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# రతన్ టాటాకు ఘన నివాళి

మల్లాపూర్, ప్రభాతవార్త :



పారిశ్రామిక దిగ్గజం దాతృత్వ శిఖరం టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటాకు మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో గ్రామస్థులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ టాటా వ్యాపార సామ్రాజ్యాన్ని దేశ విదేశాల్లో విస్తరించి పేదవాడి కారు కలను తీర్చాలని నానో తెచ్చిన టాటా గొప్ప వితరణ శీలి యుతకు ఆదర్శప్రాయుడు విలువైన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన వ్యాపార సంస్థలకు సుస్థిరమైన నాయకత్వాన్ని అందించారని మెరుగైన సమాజం కోసం కృషి చేశారని, విద్యా వైద్యం పారిశుద్ధ్యం జంతు సంరక్షణ తదితర రంగాల విశేషమైన సేవలు అందించారని విశిష్టమైన వ్యక్తిత్వంలో ఎంతో మందికి అప్తుడైన రతన్ టాటా దూరం కావడం చాలా బాధాకరమని వారి సంపాదనలో 65 శాతం విరాళల ద్వారానే సమాజానికి సేవచేసిన గొపప భాగ్యశీలిగా వారు నిలిచిపోతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మోహన్‌రెడ్డి సామాజికవేత్త విష్ణు వర్ధన్ రాజు, మాజీ సర్పంచ్ సాయికుమార్, కొంద గణేష్, రవితేజ, ఎల్లాల రాజేష్, సమన్, వినోద్, అంజిరెడ్డి, నరేందర్, గంగారాం, అశోక్, జీవన్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఏర్పాట్ల పరిశీలన

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని దసరా పండగ సందర్భంగా వ్యవసాయ మార్కెట్‌లో జంబి గద్దె వద్ద ఏర్పాట్లను, పరిసరాలను డిఎస్పీ ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ టి. మోహన్‌త కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దసరా పండుగ రోజు వ్యవసాయ మార్కెట్ ప్రాంగంలో పోలీసు బందోబసున ఏర్పాటుచేయాలని డిఎస్పీకి కమిషనర్ విన్నవించారు. రావణ దహనాన్ని ఒకటి తర్వాత ఒకటి వరుస క్రమంలో పెట్టుకోవాలని, కాల్చేటప్పుడు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలియజేసినారు. దసరా పండుగా రోజు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో పరిసరాల్లో లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ముందస్తుగా ఫైర్ సేఫ్టీ కొరకు ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి, డీఈ నాగేశ్వర్, ఏఈ తిరుపతి, వార్డ్ కౌన్సిలర్ బంగారుకాళ్ళ కిషోర్, ఇంఛార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకున్న ప్రభుత్వ విప్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని శృంగేరి వేద పాఠశాల పండితులు రాధకృష్ణ శర్మ నివాసంలో నెలకొల్పిన దుర్గా మాత అమ్మవారిని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. అమ్మవారి చండియాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజలు శుఖ సంతోషాలు, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్ధించారు. ప్రజలంతా హైందవ ధర్మాన్ని పాటిస్తూ జీవితంలో ముందుకు పోవాలని కోరారు. మహిషాసురుని అంతమొందించడం అంటే చెడుపై మంచి గెలుపుగా భావించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తుందన్నారు. భారతదేశంలో దసరా ఒక పెద్ద దసరా పండుగన్నారు. విజయ దశమి విజయానికి సూచికన్నారు. ప్రతి ఒక్కరు దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలన్నారు. శనివారం జరిగే విజయ దశమి పురస్కరించుకుని ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరిని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, సీనియర్ నాయకులు దొమ్మాట నర్సయ్య, జిలా ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, అక్కపల్లి బాలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు కాస శ్రీనివాస్, గంగి స్వామి, గౌరి శంకర్, తాజొద్దిన్, మెడ భాస్కర్, జంగం రాజు, కూడెల్లి లక్ష్మణ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

**-డ్రంక్ అండ్ డ్రైవ్‌కు ప్రత్యేక బృందాలు**
**-ఎస్సై శివకుమార్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రశాంత వాతావరణంలో దసర పండుగ వేడుకలు జరుపుకోవాలని ఎస్సై శివకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. పండుగ పురస్కరించుకుని మద్యం సేవించి వాహనాలు నిడిపితే కేసులు తప్పవని హెచ్చరించారు. ప్రతీ ఒక్కరు శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. దుర్గామాత ఊరేగింపులో డీజేలకు ఏలాంటి పర్మిషన్ లేదన్నారు. నిర్ణిత సమయం లోపు దుర్గామాత ఊరేగింపులు జరుపుకొని



నిమజ్జనం చేసుకో వాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లితండ్రులు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. కేసులు నమోదయిన తర్వాత భాదపడితే లాభం లేదన్నారు. పోలీస్ సిబ్బంది ఇచ్చే సూచనలు ప్రతీ ఒక్కరు పాటించి సహకరించాలని కోరారు.

## వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు

**-పర్వతగిరి మోడల్ స్కూల్, కాలేజ్**

**-విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి**

*పర్వతగిరి, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

వృత్తివిద్యా కోర్సుల ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు దక్కే అవకాశం ఉంటుందని విద్యార్థులు విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలనే ఆలోచనలతో మోడల్ స్కూల్ వృత్తివిద్య ఉపాధ్యాయులు ఆకులపెల్లి ప్రశాంత్, తెలిపారు. పర్వతగిరి మోడల్ స్కూల్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి ఇంచార్జ్ భవాని అనుమతితో ఈ కార్యక్రమం మొదలు పెట్టినట్లు ఆకులపల్లి ప్రశాంత్ తెలిపారు. 10 రోజుల పాటు విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్‌షిప్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు ఇందులో భాగంగానే తిరుమల ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్‌లో ఫ్లెక్సీ ప్రింగింగ్ ఫోటోషాప్ అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన ఆరుగురు ఒకేషనల్ విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయులు ఆకులపల్లి ప్రశాంత్, తిరుమల ఫెక్సీ ప్రింటింగ్ యజమాని దాడి ప్రశాంత్, విద్యార్థులు సంతోష్, సిద్ధు, రాహుల్, బైరి వెంకన్న, రామకృష్ణ శ్రీనివాస్, సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోల్నినేని రాజేశ్వరరావు స్మారక క్రీడోత్సవాలు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలో దసరా ఉత్సవాలలో భాగంగా గోపాల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఫోల్ నేని రాజేశ్వరరావు స్మారక దినోత్సవాలలో భాగంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో గోపాల్పూర్ గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాలలోని గోపాల్పూర్ గ్రామంలో వాలీబాల్, కబడ్డీ క్రీడోత్సవాలకు జరిగాయి. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.3,500, రెండవ బహుమతి రూ.2,500, మూడవ బహుమతి రూ.1500తో పాటు కన్సిలేషన్ ప్రైజులు తన తమ్ముడు పోలినేని తిరుపతిరావు గెలుపొందిన వారికి ఇచ్చినట్లువారు తెలిపారు. గెలుపొందిన వారికి ఇచ్చినట్లువారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన బత్తుల శ్రీనివాస్, కార్తీక్, గౌడ యువజన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికులకు దసరా శుభాకాంక్షలు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

రీజియన్‌లోని తొమ్మిది డిపోల కార్మిక సిబ్బందికి, ఆఫీస్ స్టాఫ్‌కు, సెక్యూరిటీ సిబ్బందికి, మరియు తొమ్మిది డిపోల డిపో మేనేజర్లకు, సూపర్వైజర్లకు, వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను దసరా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా దసరా సందర్భంగా తమ విధులతో పాటు అదనంగా డబుల్ డ్యూటీలు చేసి ప్రాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చిన రీజియన్‌లోని డ్రైవర్లకు కండక్టర్లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తిరిగి 13వ తేది నుండి 20వ తేది వరకు తిరుగు ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చి ఆర్టీసికి మంచి పేరు తేవాలని ఆర్టీసి సిబ్బందిని కోరారు.

## దూర్గమాతను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి

**-అమ్మవారి ఆలయంలో శాలువాతో సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో ఉన్న దుర్గ మాతను బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి దర్శించుకొని ప్రజలు సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని వెడుకున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు చిన్నపరెడ్డి సురేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించిన భక్తజన జన కమటీ మండల వ్యవస్థాపకులు శీలం ఆనీల్ కుమార్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు చిట్టి గౌడ్, పైడిపల్లి కిరణ్, గొడిశాల శ్రీనివాస్, శ్రీధర్, విక్రమ్ గౌడ్, ప్రశాంత్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, పెరుగు మధు తదితర బీజేపీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతరామచంద్రస్వామి వారి దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల దేవాలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారి అలంకరణలో అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి 8వ రోజు అమ్మవారికి విశేష పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. పర్ణశాలకు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్ధప్రసాదాలు స్వీకరించారు.




## దుర్గామాతకు బంగారు పట్టు చీర అందించిన నేత కళాకరుడు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని నేత కళకారుడు వెల్ది హరిప్రసాద్ నేహ్రునగర్ అంబభవని( దుర్గ మాత) దేవాలయం బంగారు పట్టు చీర శుక్రవారం అలయ చైర్మన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ గత వారం రోజులు వన్‌గ్రాము బంగారం, వివిధ పట్టు ధారలతో చీరను తయారు చేయడం జరిగిందని తెలిపారు. సుమారు 25వేల రుపాయల ఖర్చు చేయడం జరిగిందని అన్నారు.

## కళాకారులకు డప్పులు పంపిణీ చేసిన యువ నాయకుడు

ఎండపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని రాజారాంపల్లి గ్రామంలో శుక్రవారం రోజున గ్రామానికి చెందిన యువ నాయకుడు సంఘ రమేష్‌యాదవ్, సౌ హృదయంతో కళాకారులకు డప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రమేష్, పోడేటి సతీష్, గాజుల విజయ్, సోమిశెట్టి రమేష్, రేండ్ల కృష్ణ, మెరుగు జానీ, ఏలేటి చంద్రారెడ్డి, సంఘ రాములు, ఏలేటి విజయ్, మోహన్‌రెడ్డి, ఏలేటి లచ్చిరెడ్డి, మంతెన శ్రీనివాస్, మాదిగ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీరలక్ష్మి అలంకారంలో కరుణించిన శ్రీలక్ష్మీతాయారమ్మ వారు

**-నేడు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రా చలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీదేవీశరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి వేడుకలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతా యారమ్మ అష్టలక్ష్మి అలంకా రాలలో దర్శనమిస్తుండగా ... శుక్రవారం వీరలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులను దీవించారు. అర్చకస్వాములు ముందుగా ఉదయం అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అమ్మవారిని వీరలక్ష్మి అలంకారం గావించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం కుంకుమార్చన, విశేషదర్బారు సేవ, నివేదన, మంత్రపుష్పం, భక్తులకు ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

# ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**సిఎం సహాయనిధి నిరుపేదలకు ఆసరా నిలుస్తోంది**
**జగిత్యాల నియోజకవర్గంలోని 208 మంది లబ్ధిదారులకు రూ.59,18,000 విలువైన సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ**
**ఆరోగ్యశ్రీలో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం**
**రతన్‌టాటా సేవా దృక్పథం ఆదర్శనీయం**
**రతన్‌టాటాకు భారతరత్న ఇవ్వాలి**
**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శుక్రవారం జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 208 మంది లబ్ధిదారులకు సిఎం సహాయనిధి కింద మంజూరైన రూ.59,18,000 విలువైన చెక్కులు లబ్ధిదారులకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిరుపేదలకు అండగా నిలిచేందుకు సిఎంఆర్ఎఫ్ ఆసరాగా నిలుస్తుందని,విద్య,వైద్యం పొందడం పౌరుల హక్కు అని అన్నారు.సిఎ రేవంత్‌రెడ్డి ఆరోగ్యశ్రీతో ఉచితంగా అందించే వైద్య సదుపాయాలు పరిమితి రూ.5 లక్షల నుండి 10 లక్షలకు పెంచారని అన్నారు.ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నిరుపేదలకు ఆర్థికభారం కాకూడదని ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా ఉచిత వైద్య సేవలను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ప్రభుత్వపరంగా వైద్య సదుపాయం పొందే అవకాశం లేనప్పుడు మాత్రమే ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు.నిమ్స్‌లో వైద్య ఖర్చులకు ఎల్‌వోసి పొందే అవకాశం ఉందని,నిమ్స్‌లో అన్నివిభాగాల్లో వైద్య సదుపాయం ఆధునిక సౌకర్యాలు ఉన్నాయని అన్నారు.క్యాన్సర్‌కు సంబంధించి అత్యంత ఆధునిక సదుపాయం సైతం అందుబాటులో ఉందని అన్నారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భారత వ్యాపార దిగ్గజం రతన్‌టాటాకు నివాళులర్పించారు.టాటా ఏయిర్ లైన్స్ ఏర్పాటు చేస్తే నెహ్రూ ప్రభుత్వ పరంగా చేశారని గుర్తుచేశారు.భారతదేశ అభివృద్ధిలో రతన్‌టాటా కీలకపాత్ర పోషించారని,తనకు వచ్చిన లాభాల్లో సగానికిపైగా ఇతరులకు సాయం చేయాలని దానం చేశారని అన్నారు.రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని అన్నారు.జగిత్యాలలో సమగ్ర రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని సిఎంకు విజ్ఞప్తి చేసినామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.పాండవుల కౌరవుల మద్యప్రత్యక్ష యుద్దంలో విజయం సాధించినందుకు గుర్తుగా విజయ దశమి నిర్వహించుకుంటున్నామని అన్నారు.విజయదశమి అందరికీ విజయం చేకూర్చాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తూటి రఫీ తండ్రి బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్త పరిచారు. అలాగే అమ్ము పెద్ద రవి తండ్రి అమ్ము పెద్ద రాయమల్లు ఇటీవల మరణించగా, కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శించి, ఓదార్చారు. మంత్రి వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, మాజీ జడ్పీటిసి నాగినేని జగన్మోహన్ రావు, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ నాయకులు కోల విజయ్ గౌడ్, గాదం శ్రీనివాస్, బొలినేని బుచ్చం రావు తదితరులున్నారు.

# అమ్మవారికి ఘనంగా సుగంధ ద్రవ్య అభిషేకం

**మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :** పట్టణంలోని వాసవీ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో అమ్మవారికి సుగంధ ద్రవ్య అభిషేకం నిర్వహించారు. ఇట్టి అభిషేకంలో జిల్లా అధ్యక్షుడు లింబాద్రి పాల్గొని అభిషేకం నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ మహర్నవమి అనగా దసరా నవరాత్రుల తొమ్మిదవ రోజు, ఇది నవరాత్రి పండుగలో అత్యంత ముఖ్యమైనది. మహర్నవమిని ఆయుధ పూజ లేదా శక్తి పూజ అని కూడా పిలుస్తారు. ఈ రోజు దుర్గా దేవిని మహిషాసురమర్ధిని రూపంలో విషేశంగా పూజిస్తారు. ఆమె శక్తిని, విసయం సాధించిన గౌరవాన్ని స్మరించుకుంటారు. మహరవమి విశిష్ట ఆయుధ పూజ మహర్నవమి నాడు ఆయుధ పూజ లేదా సాధన పూజ జరుపుతారు. దీనిలోపల యుద్వానికి వ్యాపారానికి, విద్యకు సంబంధించిన సాధనాలు (ఆయుధాలు, పుస్తకాలు, వాహనాలు) శుభకార్యాలుగా పూజించబడతాయి. దీని ద్వారా ఆ సాధనాల ద్వారి విజయాన్ని సంపదను కోరుకుంటార. దుర్గాదేవి మహిషాసురు. మర్ధిని అవతారం ఈ రోజున దుర్గా దేవి మహిషాసురుడిని సంహరించడంతో భక్తులు ఆమెకు ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ రోజున దుర్గామాత యొక్క శక్తి పరాకాష్ట స్థాయిలో ఉంటుంది అని నమ్మకం. శత్రువులపై గెలుపు కోస భక్తులు ప్రార్తిస్తారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు దేవాలయాల్లో మరియు ఇళ్లలో దుర్గాదేవికి సమర్పణలు, హోమాలు నిర్వహించబడతాయి. ఈ పూజ ద్వారా భక్తులు తమ జీవితాల్లో విజయాన్ని, శ్రేయస్సును, శాంతిని కోరుకుంటారు. నవమి హావనం కొంతమంది భక్తులు మహర్నవమి రోజున హవనాలు, హోమాలు నిర్వహిస్తారు. దీని వల్ల శత్రువులపై గెలుపు, శారీరక మరియు మానసిక శక్తి, ఆరోగ్యం పొందడానికి విశ్వాసం ఉంటుంది. కన్యాపూజ మహర్నవమి రోజున కన్యా పూజ అనేది ఒక ముఖ్యమైన భాగం చిన్న చిన్న బాలికలను దుర్గామాత రూపంలో భావించి, వారికి పూజలు చేసి, ఆహారం సమర్పిస్తారు. దీని ద్వారా స్త్రీ శక్తిని స్మరించుకుంటారు. సమాప్తి కోసం సిద్దత ఈ రోజు పూజలతో నవరాత్రుల పూర్తి సమర్పణకు సమయం వస్తుంది, దసరా లేదా విజయదశమి రోజు దుర్గాదేవి పునరావాసాన్ని జరుపుకువడానికి భక్తులు సిద్దమవుతారు. ఈ విధంగా మహర్నవమి అనేది దసరా నవరాత్రులలో అత్యం పవిత్రమైన రోజుల్లో ఒకటి భక్తులు దుర్గామాతకు ఆమె శక్తికి తమ భక్తిని ఆర్పిస్తూ తమ విజయాన్ని కోరుకునే పండుగా అని అన్నారు. అ కార్యక్రమంలో చాడ సురేష్, కోట కిరణ్, ఎల్మీ రవి, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ కటకం శంకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## హుజురాబాద్, జమ్మికుంట సబ్ ట్రెజరీలలో డిప్యూటి డైరెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్, జమ్మికుంట సబ్ ట్రెజరీ కార్యాలయాలలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ఉద్యోగులను, పెన్షనర్లను, వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఫిర్యాదులతో శుక్రవారం కరీంనగర్ జిల్లా ట్రెజరరీ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీలు చేసారు. రెండు చోట్ల విధులను నిర్లక్ష్యం చేస్తూ, కార్యాలయానికి వచ్చే వారిని ఇబ్బందులకు గురిచేస్తుండడంతో పలువురు ఉద్యోగులకు షోకాజు నోటీసులు జారీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటి డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉద్యోగ విధులు నిర్వర్తించాలని, బిల్లులు ఎక్కడ పెండింగ్ లేకుండా ఏరోజుకు ఆ రోజు పాస్ చేయాలని ఆయన ఆధేశించారు. ట్రెజరీ కార్యాలయాలలో ఎక్కడ ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా, చిత్తశుద్ధితో పనిచేయాలని నాగరాజు సిబ్బందికి ఆధేశాలు జారీ చేసారు. ఆకస్మిక తనిఖీలతో హుజురాబాద్, జమ్మికుంట సబ్ ట్రెజరీ కార్యాలయాలలో ఉద్యోగులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

# ముగ్గురి మృతదేహాలను నక్సల్స్ తీసుకెళ్లి దహనం చేశారు

**- చత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్ మృతుల సంఖ్య 34**
**- బస్తర్ ఐజి సుందర్‌రాజన్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల పరిధిలో దట్టంగా విస్తరించి ఉన్న దండకారణ్యంలో ఈ నెల 5న దంతెవాడ సమీపంలో జరిగిన అతిపెద్ద రెండోవ ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల సంఖ్య 31 మంది మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నామని, మిగిలిన మరో ముగ్గురు మృతదేహాలను మావోయిస్టులు అడవిలోకి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించినట్లు శుక్రవారం బస్తర్ ఐజి పి సుందర్‌రాజన్ విలేకరలకు వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఒక్కసారిగా మృతదేహాలు లభ్యంకాక చెట్ల పొదల్లో ఆలస్యంగా లభించడంతో సంఖ్య పెరుగుతూపోయిందని ఆయన తెలిపారు. మృతి చెందిన మావోయిస్టులలో నక్సలైట్లు ముగురి మృతదేహాలను అభయ అరణ్యంలోకి తీసుకెళ్లి కననం చేసిన సంఘటనలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. మృతి చెందిన వారిలో ఆ ప్రాంతానికి చెందిన దళ నాయకుల..? ప్లాటూన్‌కు చెందిన నాయకుల.. కేంద్ర, రాష్ట్ర మావోయిస్టు కమిటీలకు చెందిన నాయకుల అంశంపై..? పోలీసులు లోతుగా విచారణ జరుపుతన్నట్లు తెలిసింది. గత వారం రోజులుగా దండకారణ్యంలో ఆదివాసీగూడాలు బిక్కుబిక్కుమంటూ కాలం గడపుతున్నాయి.

**బిజెపి నేతలకు మావోయిస్టుల హెచ్చరిక..** చత్తీస్‌ఘడ్ ప్రాంతంలోని మాడేడ్ ఏరియా దండకారణ్య కమిటీ, బిజెపి నేతలను హెచ్చరిస్తూ ఆ ప్రాంతంలో లేఖలు విడుదల చేయడం కలకలం రేపుతుంది. బిజెపి నాయకులు ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, చత్తీస్‌ఘడ్ బిజెపి నేతలని మావోయిస్టులు హెచ్చరించడంతో అక్కడ కలకలం మొదలైంది. బిజెపి పార్టీ విస్తరణ చర్యలు నిలిపివేయాలని, ఆ ప్రాంత బిజెపి నేతలు వెంకటేశ్వర్, బిలాల్ ఖాన్‌లను మావోయిస్టు పార్టీ హెచ్చరికలు జారీ చేసింది. బీజాపూర్ జిల్లాలో సైతం మావోయిస్టు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలుస్తుంది. రాజకీయ పార్టీల నాయకులు తమ అధేశాలను దిక్కరిస్తే.. తీవ్ర పరిణామాలు తప్పవని మావోయిస్టు పార్టీ హెచ్చరించింది. దీనితో గత రెండు రోజులుగా చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్, సుక్మా జిల్లాలలో బిజెపి మెంబర్ షిప్ డ్రైవ్ ఎక్కడిక్కడ నిలిచిపోయినట్లు తెలియవచ్చింది. ఏదిఏమైనప్పటికి పోలీసుల చేతిలో తీవ్రంగా నష్టపోయిన మావోయిస్టులు ప్రతికార చర్యలకు పాల్పడే అవకాశాలు ఉండడంతో పోలీస్ యంత్రాంగం చత్తీస్‌ఘఢ్ రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తుగా ఎక్కడిక్కడ చర్యలు తీసుకుంటుంది. దండకారణ్యంలో ఇంక మావోయిస్టు బలగాల సంఖ్య ఇంక అధికంగానే ఉన్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.



## కల్వచర్లలో వెళ్ళి విరిసిన పువ్వుల పండుగ

**- ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేత**

**రామగిరి-ప్రభాతవార్త** మండలంలోని కల్వచర్ల గ్రామ ప్రజలు,మహిళలు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.దీనికి తోడు స్థానికులు రేండ్ల కుమారస్వామి దంపతులు చివరి రోజు బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని ప్రముఖ యూట్యూబ్ స్టార్ లను సద్దుల బతుకమ్మ వేడుకలకు ఆహ్వానించి మహిళల ఉత్సాహాన్ని మరింత రెట్టింపు చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని వాడవాడకు తిరిగి 35 ఉత్తమ బతుకమ్మలను ప్రముఖ యూట్యూబ్ స్టార్స్ రావుల సిరి చారి,బొళ్ళపెల్లి సుమన్ గౌడ్,గుగులోతు రవళి లతో గుర్తించి వారికి ప్రథమ,ద్వితీయ బహుమతులను రేండ్ల శారద కుమారస్వామి అందజేశారు.ఇంత అత్యంత వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించి మహిళల పట్ల వారికున్న గౌరవాన్ని గుర్తించిన దంపతులకు స్థానిక మహిళలు,ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కరీంనగర్‌లో ఫుడ్ టాస్క్ ఫోర్స్ దాడులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





కరీంనగర్ జిల్లాలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషన్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ టాస్క్ ఫోర్స్ హెడ్ అసిస్టేంట్ ఫుడ్ కంట్రోల్లర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి, పి. స్వాతి, శిరీకల బృందం కరీంనగర్ పట్టణంలోని మైత్రి హోటల్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మైత్రి రెస్టారెంట్ నందు రిఫ్రిజిరేటర్‌లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడం, ఫుడ్ గ్రేడ్ లేని ప్లాస్టిక్ వకర్లలో భారీగా మాంసపు ఉత్పత్తులను నిలువ చేసి,హానిక ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్ డ్రమ్ స్టిక్స్,తుప్పు పట్టిన వంట పాత్రలను వంటలు తయారు చేయడానిక ఉపయోగించి, ఫంగస్ బూజు పట్టిన కూరగాయలను గుర్తించడంలో హోటల్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల ఆర్యోగానికి హానీ కలగకూడదని అప్పటికప్పుడే 25 వేల విలువగల 20 కేజీల మాంసపు ఉత్పత్తులను ధ్వంసం చేసి నోటీసులు జారీ చేశారు. అలాగే మిఠాయివాళా స్వీట్ షాప్‌లో తనిఖీ చేయగా మోతాదుని మించిన కృత్రిమ హానికరమైన రంగులను స్వీట్స్ తయారీకి ఉపయోగిఆంచడం కేక్స్, స్వీట్స్ తయరీలో ఎక్స్పైరీ డేట్ లేని బ్రెడ్ ప్యాకెట్స్, లేబుల్ డిఫెక్స్ గుర్తించిన ఇతర పదార్థాలను సమారు 7 వేల రూపాయల విలువ గల ఆహార పదార్థాలను గుర్తించి వాటిని ధ్వంసం చేసి, అపరిశుభ్ర మైన వాతావరణంలో ఆహారం తయారు చేసి అమ్ముతు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న సదరు మిఠాయి దుకాణాల యాజమాన్యంపై తీవ్ర అభ్యంతరం వ్యక్త పరుస్తూ, ఎఫ్ఎస్ఎస్ఏ చట్టానికి సంబంధించిన నోటీసులను జారీ చేసినట్లు, కేసు నమోదు చేస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి తెలిపారు. తెలంగాణలో పలు జిల్లాల వ్యాప్తంగా ఇకనుంచిరచుగా టాక్క్ ఫోర్స్ బృందం తనిఖీలను నిర్వహిస్తుందని కల్తీకి పాల్పడేవారు ఎంతటి వారైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జ్యోతిర్మయి తెలిపారు. కాబట్టి వ్యాపారస్తులందరూ ఆహార పరిరక్షణ చట్టం మీద అవగాహన పెంచుకొని, తగిన ణాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు సురక్షిత ఆహార పదార్థాలను అందించాలని హెచ్చరించారు. ఈ టాస్క్‌ఫోర్స్ దాడుల్లో ఫోర్స్ ఆఫీసర్స్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తీవ్ర జ్వరంతో బాధపడుతున్న జువ్వాడి

### -కోలుకోవాలని పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు గత నాలుగు రోజుల నుండి తీవ్ర జ్వరంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ దుర్గామాత ఆలయంలో పూజలు నిర్వహించారు.

## దుర్గామాతను దర్శించుకున్న ప్రభుత్వ విప్

చందుర్తి, ప్రభాతవార్త.



దేవీ నవరాత్రుత్స వాల్లో భాగంగా చందుర్తి మండల కేంద్రంలోని లయన్స్ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రుత్స వాల్లో దుర్గామాతను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. మన దేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా ఉంటుందని, ప్రపంచ దేశాలు వాటిని పాటిస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు. తెలంగాణ రాష్టంలో అత్యంత వైభవంగా నిర్వహించే దసరా వేడుకలకు దేశ విదేశాల్లో నుంచి ఈ పండుగ సందర్భంగా వస్తున్నారని తెలిపారు. నేడు జరుగబోయే దసరా ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం గౌడ్ తదితరులున్నారు.

## జయదుర్గ అమ్మవారిని దర్శించుకున్న డిఎస్‌పి శ్రీరఘు,పట్టణ సిఐ వేణుగోపాల్, రూరల్ సిఐ కృష్ణ రెడ్డి

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జయదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో మహిషాసుర మర్ధిని అలంకరణలో దుర్గదేవి 9వ రోజు శుక్రవారం అమ్మవారు దర్శనం ఇచ్చారు.సప్తశతి పారాయణం మంత్రపుష్పం,నవగ్రహ కళాశాలకు మాతలచే కుంకుమ పూజ నిర్వహించబడింది.అమ్మవారిని దర్శించుకున్న డిఎస్పీ రఘు,పట్టణ సిఐ వేణుగోపాల్,రూరల్ సిఐ కృష్ణరెడ్డి,అధిక సంఖ్యలో భక్తులు భవని దీక్షపరులు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జయదుర్గ సేవా సమితి సభ్యులు భవాని దీక్షాపరులు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## విజయదశమి అందరికీ విజయాన్ని అందించాలి

### - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణలో అత్యంత వైభవంగా జరుపుకునే విజయ దశమి పండుగ సందర్భంగా ప్రజలందరికీ అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అందరికీ నాణ్యమైన అన్ని మౌలిక సౌకర్యాలతో పాటు మంచి విద్య అందాలని ఆక్షాంకించారు. చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి జరుపుకుంటామని, గత పాలక ప్రభుత్వం చెడుపై మంచి, దుష్టశక్తులపై కాంగ్రెస్ సాధించిన విజయానికి ప్రతీకగా తెలంగాణ ప్రగతిభాటలో నడిపేలా పాలక ప్రభత్వం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖను ప్రక్షాలన చేసి విద్యార్థులు, యువతకు ఇచ్చున హామీలను నెరవేర్చాలని కోరారు.

## వైభవంగా శతచండి హోమం

### -పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



శ్రీ దేవి శరన్నవరాత్రోత్స వాలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత ఎదుట శుక్రవారం శతచండి హోమం వైభవంగా జరిగింది. గ్రామ పురుహితులు రాచర్ల పార్థసారధి శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద మంత్రోచ్చరణలతో శతచండి హోమాన్ని నిర్వహించారు. పెద్ద ఎ త్తున భక్తులు భక్తిశ్రద్ధలతో శతచండి హోమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో మార్గదర్శి యూత్ సభ్యులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో 108బోగాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో నవదుర్గా సేవా సమతి ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రోత్స వాలు నిర్వహిస్తున్నారు. దుర్గామాత మండపం వద్ద ప్రతి రోజు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, సామూహిక కుంకుమార్చనలు, యాగాలు చేపడుతున్నారు. దీనిలో భాగంగానే అమ్మవారి 108రకాల ప్రసాదాలతో నైవేద్యాలు సమర్పించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార ్యక్రమంలో నవదుర్గా సేవా సమతి సభ్యులు, నిర్వాహకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సిల్వర్ జూబ్లీ కోలాటం పోటీలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
నేడు (శనివారం) సాయంత్రం 4 గంటలకు కమలాపూర్ మార్కెట్ (రావి చెట్టు దగ్గర) ప్రగతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవం, దసరా వేడుకలను పురస్కరించుకొని కోలాటం పోటీలను నిర్వహిస్తోందని ప్రగతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలసాని కుమారస్వామి తెలిపారు. ఈ పోటీలకు పాల్గొనే వారి జట్లు ముందుగా తమ పేరు నమోదు చేసుకోవాలని, పాల్గొనే వారు తమ టీమ్ యూనిఫాం/డ్రెస్ కోడ్ ధరించాలని కోరారు. న్యాయమూర్తులు, నిర్వాహకుల నిర్ణయాలే అంతిమమైనవి, పోటీలలో పాల్గొనే వారు ఈ విషయాలను పాటించవలెనని ప్రగతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సూచించారు. ఈ పోటీలలో ఉత్తేజకరమైన బహుమతులు, మొదటి బహుమతి రూ. 3000, రెండవ బహుమతి రూ. 2000, మూడవ బహుమతి రూ. 1000 అందజేయబడునని తెలిపారు. పాల్గొనే బృందం యొక్క స్థానాన్ని సురక్షితంగా ఉంచడానికి 8978048096 నెంబర్ కు కాల్ చేసి మీ బృందం పేరును నమోదు చేయండని అన్నారు. ఈ కార్యక్రమంలో కోలాటం నైపుణ్యాలను ప్రదర్శించమని ప్రగతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలసాని కుమారస్వామి తెలిపారు.

# ఘనంగా భాగ్యనగర్ ఎడిటర్ జీవగడ్డ విజయ్ కుమార్ వర్ధంతి వేడుకలు

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:**
జీవగడ్డ దినపత్రిక ఎడిటర్ భాగ్యనగర్ విజయ్ కుమార్ పదవ వర్ధంతి వేడుకలు శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద విజయ్ కుమార్ మిత్ర బృందం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.... పత్రిక ద్వారా సమాజ ప్రగతి కోసం, సామాన్య ప్రజల జీవన ప్రమాణాల, మౌళిక సదుపాయాల కోసం అనేక రకాల పోరాటాలు చేసి, ఉద్యమాలు నిర్వహించి ఎనలేని సేవలు చేశాడని, విజయ్ కుమార్ కరీంనగర్ కేంద్రంగా యువ సాహితి, కరీంనగర్ సాహితి మిత్ర మండలి ఉద్యమ సాహితి లాంటి సాహిత్య సంస్థల వ్యవస్థాపకులుగా పలు పుస్తకాలు ప్రచురణకర్తగా విద్యుల్లత, జీవగడ్డ పత్రికల సంపాదకులుగా పనిచేసి గుర్తింపు పొందారని, భాగ్యనగర్ విజయ్ కుమార్ ను స్మరించుకోవడమే కాకుండా ఆయన ఆశయ సాధనలో మనం నిర్వహిస్తున్న భూమికను గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్, టిఆర్ఎస్ నాయకులు చందా గాంధీ, పివి జిల్లా సాధన సమితి అధ్యక్షులు భీమోజు సదానందం, డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, సైదాపూర్ మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకట రాజం, పులి జగన్నాథం, వేల్పుల ప్రభాకర్, రామ్ రాజేశ్వర్, శనిగరపు భాస్కర్, పోతరాజు సంపత్, తలారి విష్ణు, సాయి, బిసి నాయకులు ఆళ్ళ కేశవులు, కొల్లూరు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# దసరా వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి

**-- మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్**

**మల్యాల, ప్రభాత వార్త:**
విజయదశమి సందర్భంగా శనివారం దసరా వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు. మల్యాలలో జరిగే దసరా వేడుకల ఏర్పాట్లను శుక్రవారం స్థానిక మేజర్ పంచాయతీ ఈవో శ్రీకాంత్ తో కలిసి పరిశీలించారు. షమీ, ఆయుధ పూజ, జమ్మి వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బురుజు వద్ద భారీకేడ్లతో కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామ పెద్దలు నిర్ణయించిన సమయం ప్రకారం దసరా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు. దసరా వేడుకల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎటువంటి ఘర్షణలు, సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు దసరా వేడుకలను జరుపుకోవాలని, వేడుకల సందర్భంగా అలజడులు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.



# అసంపూర్తి బస్టాండ్.. బతుకమ్మ ఆటకు దిక్కైంది

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
తెలంగాణ వ్యాప్తంగా గ్రామాలలో, పట్టణాలలో గురువారం రాత్రి అంబరాన్నంటే సంబరాలతో పల్లెల్లో ఆడపడుచులు, బతుకమ్మలు పేర్చుకుని వాటికి పూజలు చేసి, చెరువుగట్లకు బయలుదేరగానే.. అనేక ప్రాంతాలలో ఎడతెరపి లేకుండా ఆకస్మిక వర్షం కురిసింది. అందులో భాగంగానే హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండల వ్యాప్తంగా 3-4 గంటల పాటు ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కమలాపూర్ గ్రామ మహిళలు బతుకమ్మను తీసుకుని కొంత మంది చెరువు కట్ట వద్దకు వెళ్లగా.. మరికొంత మంది కమలాపూర్ బస్టాండ్లో నూతనంగా నిర్మిస్తున్న అసంపూర్తి బస్టాండ్లో స్లాబ్ కిందికి చేరుకుని ఆడపడుచులు రెండు గంటల పాటు అక్కడే బతుకమ్మలను పెట్టి సంబరంగా బతుకమ్మ ఆటలు ఆడుకున్నారు. వరుణదేవుడు కరుణించకపోయిన గంగ దేవి, గౌరి దేవిల సంవాదంతో వర్షంలో తడవకుండా ఆడపడుచులు ఈ వర్షం మమ్మల్ని ఏం చేయలేదంటూ సంబరంతో చిందులు వేసారు. నిర్మాణంలో ఉన్న అసంపూర్తి బస్టాండే బతుకమ్మ ఆటలకు పనికొచ్చింది అంటూ మహిళలు హర్షం వ్యక్తం చేసారు.



# మహిషాసుర మర్దినీ దేవీ అలంకారంలో అమ్మవారి దర్శనం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
యాదాద్రి జిల్లా వెంచేసి ఉన్న శ్రీయాదగిరి లక్ష్మీన రసింహస్వామి వారి దేవస్థానం అను బంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధినీ సమేత రామ లింగే శ్వర స్వామి ఆలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో తొమ్మిదవ రోజు మహిషాసుర మర్దినీ దేవీ అలంకారంలో అమ్మవారి దర్శనం, ప్రాతఃకాల పూజ స్థాపితదేవత హవనం అర్చనలు, పా రాయణములు, గాయత్రి జపములు, లలిత సహస్రనామ ర్చన, మధ్యాహ్న పూజ నీరాజన మంత్రపుష్పములు తీర్థప్రసాద వితరణ జరిగింది. సాయంకాలం శ్రీదేవీ చతుషష్టి ఉపచార పూజ సహస్రనామార్చన నీరాజనం మంత్రపుష్పములు సువాసినీ పూజలు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

హుజూరాబాద్ వార్త

# దుర్గామాత మండపం వద్ద చండీ హోమం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**



బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో దుర్గామాత మండపం వద్ద శనివారం అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు భాస్కర్ ఆధ్వర్యంలో రుద్ర సహిత చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత దీక్షాపరులు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

**విలాసాగర్ లో...**
బోయినిపల్లి మండలంలో విలాసాగర్ గ్రామంలో దుర్గామాత మండపం వద్ద శనివారం వేద పండితుల ఆధ్వర్యంలో రుద్ర సహిత చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనుకయ్య, బండారి రాములు, మారం ఉపేందర్, బూర మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి కాకతీయ పాఠశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



సమాజంలో తల్లి, తండ్రి, గురువు దైవంతో సమానమని, అంతటి గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందని కాకతీయ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. జమ్మికుంట పట్టణంలోని స్వాతి ఫంక్షన్ హాల్ లో కాకతీయ విద్యార్థులు 2008 - 2009 సంవత్సరాలకి చెందిన ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, పట్టణ సిఐ వరంగంటి రవి హజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులైతే, విద్యను బోధించిన గురువు రెండవ గురువని, తల్లిదండ్రులు నవ మాసాలు మోసి, కని పెంచితే బాహ్య ప్రపంచానికి క్రమశిక్షణ, మంచి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేది గురువు అని, జీవితంలో మరుపురాని రూపం బాల్యం అని, అలాంటి బాల్యంలో చదువు చెప్పిన గురువులను సన్మానించడం గొప్ప విషయమని అన్నారు. 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు చిరునవ్వులతో, ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలిసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి తెలుసుకొని ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కృపతో ప్రతీ ఒక్కరూ సమాజ సేవలో కొనసాగాలి

**- బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
అమ్మవారి కృపతో ప్రతీ ఒక్కరూ సమాజ సేవలో కొనసాగాలని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. దేవీ నవరాత్రుత్స వాల్లో భాగంగా రామగుండం నియోజక వర్గంలోని పలు మండపాల్లో కొలువుదీరిన అమ్మవారి విగ్రహాలను శుక్రవారం బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి దర్శించుకున్నారు. నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు కాళికామాత అవతారంలో దర్శనమిస్తున్న దుర్గామాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం వారు స్థానిక దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అజయ్, టింకూ, శ్రీదేవి, భాగ్య, ప్రశాంత్, అరవింద్, సుమన్, సతీష్, నాగరాజు తదితరులున్నారు.



# ఉద్యోగాల భర్తీతో యువతలో విశ్వాసాన్ని పెంపొందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

గోదావరిఖని, ప్రభాతవార్త.
రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీతో యువతలో విశ్వాసాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెంపొందిస్తున్నదని బ్లాక్ 1 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదరబోయిన రవి కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్‌బాబు అన్నారు. డీఎస్సీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని, ఈ నియామకాల భర్తీ, నిరుద్యోగ యువతకు భరోసా కల్పించిందని, కాలయాపన లేకుండా ఉద్యోగ ఖాళీలు భర్తీ అవుతాయని నమ్మకం కలుగుతుందని, నిరుద్యోగ యువత భావిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా సమర్ధవంతమైన పాలన కొనసాగిస్తు న్నారని, ప్రజా పాలన సంక్షేమ కార్య క్రమాలు అమలు చేస్తున్న క్రమంలో అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారు పేర్కొ న్నారు. రాష్ట్రంలో అధికా రంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలను చేపడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో రోజు రోజుకు మద్దతు పెరుగుతుండటంతో దురుద్దేశ్యంతో ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాల వైఖరి పట్ల ప్రజల్లో స్పందన ఉండటం లేదని, ఈ ప్రభుత్వం పని చేస్తున్న ప్రభుత్వమని, సింగరేణి వ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులకు ఇటీవల లాభాల బోనస్, కాంట్రాక్టు కార్మికులకు మొదటి సారి లాభాల్లో 5వేల రూపాయల బోనస్ లభించడం కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతోందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామగుండం ప్రజలకు వారు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# గణేష్ మండప భవన నిర్మాణానికి రూ.5వేల విరాళం

**- అందజేసిన మాజీ జడ్పిటిసి గుర్రాల లావణ్య మల్లేశం**


సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల సుభాష్ నగర్ గణేష మండప భవన నిర్మాణానికి మాజీ జడ్పిటిసి గుర్రాల లావణ్య మల్లేశం 5వేల రూపాయల విరాళం పూసాల సుభాష్ నగర్ గణేష్ మండప ఉత్సవ కమిటీకి అందజేశారు. గత 48 సంవత్సరాలుగా సుభాష్ నగర్ వారు వినాయకుని ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. అదే మండపంలో మొట్టమొదటిసారిగా దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకొని దుర్గాదేవి విగ్రహాన్ని దాత మేర్గు జ్యోతి యాదగిరి సహకారంతో అమ్మవారి విగ్రహాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి మల్లేశం దుర్గాదేవి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి దీవెనలతో నియోజక వర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ఆర్థికంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ గణేష్ మండప ఉత్సవ కమిటీ, యూత్ సభ్యులు తదితరులున్నారు.

# శ్రీ మహిషాశుర మర్ధిని అవతారంగా అమ్మవారు

ఎలిగేడు,ప్రభాతవార్త :
దుర్గమాతదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వేడుకల్లో శుక్రవారం శ్రీ మహిసాసురమర్దిని అవతారంగా భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. మహిళలు అమ్మవారిని దర్శించుకొని మొక్కుల్ని చెల్లించుకున్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన బాల్యమిత్రులు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన దీకొండ మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో 2003-04 బ్యాచ్ అతని 10వ తరగతి బాల్యమిత్రులు డబ్బులు పోగు చేసి మృతుని కుటుంబ సభ్యులకు సుకన్య యోజన పథకం క్రింద 40,000 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్‌ను మృతుని భార్య,కుమారైలకు అందజేశారు. భవిష్యత్తులో పిల్లల చదువులకు మేమున్నామంటు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు కొప్పుల మహేష్,మల్లెత్తుల సంతోష్, బొమ్మనవేణి సతీష్,అమరగాని శ్రీనివాస్,నిట్టు స్వామి,కొమ్మ సతీష్,చుక్క స్వామి,కుల పెద్దమనుషులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులకు సన్మానం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త
పట్టణంలోని 19వ వార్డుకు చెందిన మిట్టపల్లి ప్రసాద్, ఎండి.వాజిద్ ఖాన్, మహమ్మద్ అబ్దుల్ బతిన్, అబ్దుల్ అజీజ్, ఫాతిమా షాదాన్, ఫాతిమా ధరక్షన్‌లు ఇటీవల తెలంగాణ ప్రభుత్వ ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం శాసన సభ ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలన్నీ పరిపూర్ణంగా అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు అజార్ రిజ్వాన్, రిహాన్, ముజ్మిల్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# మల్టీ డిపార్ట్‌మెంట్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ గనిలో జీఎం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో మల్టీ డిపార్ట్‌మెంట్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. మల్టీ డిపార్ట్‌మెంట్ టీం ప్రొజెక్టర్ ద్వారా కార్మికులకు ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్య, రక్షణ, రవాణా గురించి కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం ఎన్. రాంమోహన్, ఐఈడి ఆంజనేయులు, ఎవోఎస్ఓ ఎస్.సాయి ప్రసాద్, ఏరియా ఇంజనీర్ పి.రమేష్, మేనేజర్ డి.రమేష్‌బాబు, కాలరీ మేనేజర్ ఎస్‌కె.అల్లావుద్దీన్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్, నాయకులు మడ్డి ఎల్లయ్య, రంగు శ్రీను, పర్లపల్లి రామస్వామి తదితరులున్నారు.

# నిరుద్యోగ యువతీ, యువకులకు అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.



జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ హైదరాబాద్ వారు తమసంస్థలో నిరుద్యోగులకు రెండు నెలల ఉచిత శిక్షణ జాబ్ గ్యారెంటీ స్వయం ఉపాధి వృత్తి శిక్షణ కోర్సుల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు ఆర్జీ 1 జీవిటిసిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం డి.లలిత్ కుమార్ హాజరై మాట్లాడారు. 18 నుంచి 28 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు పదవ తరగతి, ఇంటర్, గ్రాడ్యుయేషన్ చదివిన అభ్యర్థులను 150 మందిని ఎంపిక చేసి జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ హైదరాబాద్‌లో శిక్షణకు పంపించడం జరుగుతుందని తెలిపారు. యువతీ యువకులకు శిక్షణతోపాటు ఉచిత భోజనం, హాస్టల్ సదుపాయం కల్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులను సోమవారం గోదావరిఖని నుంచి హైదరాబాద్ వరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రోగ్రాం ఆఫీసర్ జ్ఞానేశ్వర్, ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్, జీవిటిసి మేనేజర్ డినిల్ కుమార్, ఇన్‌ఛార్జి లక్ష్మి నారాయణ తదితరులున్నారు.

# దుర్గామాతల వద్ద కుంకుమ పూజలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :
కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాల వద్ద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళవారం రాత్రి కుంకుమ పూజలు నిర్వహించారు. ఊషన్నపల్లిలోని ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపం వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దుర్గామాత దర్శనం ఇచ్చారు. గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్‌శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

# కులమతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం







– ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన చేసిన పొన్నం

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** కులమతాలకు అతీతంగా విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం యాదవుల పల్లి గ్రామంలో 20 ఎకరాల స్థలంలో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజచేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యాశాఖను పట్టించు కోలేదని, కుల,మత ప్రతిపాదికన గురుకులాలు ఎర్పాటు చేసిందని విమర్శించారు. రైతులకు రూ.రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. గ్రామాల్లో ఇంకా ఎవ్వరికైనా రుణ మాఫీ కాకుంటే అధికారులను సంప్రదించాలని కోరారు.రూ.2 లక్షలపైన రుణాలు ఉన్న రైతులకు కూడా రుణమాఫీ చేసే ఆలోచనుందని,పైన ఉన్న రుణాన్ని వారు చెల్లిస్తే మిగతా రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యం,వ్యవసాయాబివృద్దికి కృషి చేస్తుందని అన్నారు. నిరుద్యోగులకు పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇస్తూంటే తాము ఇచ్చిన నోటిఫికేషన్లతోనే ఉద్యోగాలు ఇస్తూన్నారని బిఆర్ఎస్ అనడం సిగ్గు చేటని అన్నారు.గత ప్రభుత్వంలో నోటీఫికేషన్ ఇవ్వడం,ఎవ్వరితోనో ఒకరితో కోర్టులో కేసులు వేయించి నిలిచిపోయేలా చేయడం చూశామన్నారు. డీఎస్సీ ద్వారా 10 వేల ఆరువందల మందికి ఉద్యోగ నియమాక పత్రాలు అందించామన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వచ్చే జూన్ లోపు ఇంటిగ్రేటెటెడ్ స్కూల్‌ను ప్రారంబించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్లు ప్రఫూల్ దేశాయి,లక్ష్మీకిరణ్,ఆర్టీఓ మహేశ్వర్, తహాసీల్దార్ విజయ్‌కుమార్,కాంగ్రెస్ మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు సుధగోని లక్ష్మీ నారాయణ గౌడ్,తుమ్మనపల్లి శ్రీనివాస రావు, ఎల్కపల్లి సంపత్, ఆషీక్‌పాష, సమద్, బండారు రమేష్, మాచర్ల అంజయ్య గౌడ్,బుధారపు శ్రీనివాస్, గంకిడిలక్ష్మారెడ్డి,చింతల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గోనారు.

# చొప్పదండి వార్త

## రాంలీల ఉత్సవానికి బారీ ఏర్పాట్లు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాంలీల ఉత్సవానికి బారీ ఏర్పాట్లను చేసినట్లు ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. విజయదశమి సందర్భంగా హిందూ ఉత్సవసమితి అద్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. రాంలీల ఉత్సవ సమితి కన్వీనర్ కటుకం మహేష్ తెలిపారు. ముఖ్యవక్తగా రాదమనోహర్ దాస్, రామబాణం సందించడానికి ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అదినేత వి. నరేందర్ రెడ్డి హాజరు అవుతున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అద్యక్షులు పడకంటి క్రిష్ణ, వ్యవస్థ ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి ఎన్నం మునిందర్, కో కన్వీనర్‌లు మొలుమురి రమేష్, నాయకులు దండె లింగన్న, సిరిపురం శ్రీనివాస్, దూస రాము, దండె సత్యానంద్, దండె మహేష్, గుండేటి శివశంకర్, చల్లా అనూష్, తాడూరి రామకృష్ణ, జిట్ట కుమార్, ఇప్పనపల్లి రాజేశం, మొలుమురి రాజేశం, రొడ్డవేణి రాజు, పిట్టల రఘు, బ్రాహ్మణపల్లి నాగరాజు, బొమ్మిడి రాజేందర్, గాజుల రాజు, పాకల మహేష్, తదితరులు పాల్గోన్నారు.

## దేవంపల్లిలో పనిచేయని బోరుపంపు

పట్టించుకోని అధికారులు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవంపల్లి గ్రామంలో బోరుపంపు పనచేయడం లేదని గ్రామ అధికారులకు తెలిపిన పట్టించు కోవడం లేదని గ్రామస్థులు శుక్రవారం తెలిపారు. గ్రామంలో నుండి కందుల పల్లె వెళ్లే రహదారిలో ఉన్న బోర్‌పంపు గత కొన్ని నెలలుగా పనిచేయడం లేదని, దీంతో బోర్‌పంపు చుట్టూ చెత్తాచెదారం, పశువుల పేడతో పేరుకుపోయింది. కాలనీలో తాగునీటి సమస్యతో ప్రజలకు ఇబ్బందులు పడుతున్న గ్రామ పాలన అధికారులు ప్రజల సమస్యల పట్టించు కోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్‌పంపును మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు గానీరును అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## దసరా పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు దసరాపండుగ వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ఓప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్వహించే మొదటి పండుగ దసరా అన్నారు. మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలకు, ప్రజలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపాలిటీ నూతన చైర్మెన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన చెవుగోని రజిత శ్రీనివాస్

*నకిరేకల్ 11 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ చైర్మెన్‌గా ఎన్నికైన చెవుగోని రజితకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం. నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నా వంతు సహకారం ఉంటుందని ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వంకి మంచి పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, గాజుల సుకన్య శ్రీనివాస్, భిక్షంరెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల ప్రాణాలకు అభయం కాటమయ్య రక్షణ కవచం

*నకిరేకల్ 11 ప్రభాతవార్త*

కల్లుగీత కార్మిక ప్రాణాలకు అభయం, కాటమయ్య రక్షణ కవచం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నాడు నకిరేకల్ పట్టణంలోని హైస్కూల్ నందు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి గౌడ కులస్తులకు రక్షణ కవచం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గీత కార్మికులను ప్రమాదం నుంచి రక్షించాలని ఈ కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా మన నియోజకవర్గంలో మొదటి విడత 208 మందికి కిట్లను పంపిణీ చేశారు. ప్రతి ఒక గీత కార్మికుడికి ఈ కిట్లను పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్, ఎక్సైజ్ సూపిరిండెంట్, ఎక్సైజ్ సిఐ మల్లయ్య, గౌడ కులస్తులు, నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పదిరూపాయల నాణేములు చెల్లుబాటులో ఉన్నాయి

– యూబిఐ బ్యాంకు మేనేజర్ గొల్లపల్లి రాము



**చొప్పదండి ప్రభాతవార్త:** పదిరూపాయల నాణేములు చెల్లుబాటులోనే ఉన్నాయని చొప్పదండి యూనియన్ బ్యాంకు మేనేజర్ గొల్లపల్లి రాము తెలిపారు. కొందరూ తెలియక పదిరూపాయల నాణేములు చెల్లుబాటులో లేవని వాటిని స్వీకరించడం లేదని అన్నారు. ఆర్‌బిఐ పదిరూపాయల నాణేములను రద్దు పర్చలేదని చలమణిలో నే ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు ఆయన బ్యాంకుఅసిస్టెంట్ మేనేజర్ జక్కుల మహేష్ ఇతర సిబ్బందితో కలిసి పలు దుకాణాలను ప్రధాన రహదారులలో కలుస్తూ ఫ్లా కార్డులతో అవగాహాన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాత వార్తతో మాట్లాడారు. తమ యూనియన్ బ్యాంకులో పదిరూపాయల నాణేములను స్వీకరిస్తామని తెలిపారు. చెల్లుబాటులోనే ఉన్నాయని తెలిపారు. ప్రజలు అనవసరమైన అపోహాలు నమ్మవద్దని ప్రజలకు, పలు దుకాణా దారులకు సూచించారు. తమ బ్యాంకు సేవలను వినియోగ దారులు వినియోగించుకోవాలని మెరుగైన సేవలు ఖాతాదారులకు అందించేందుకు తమ యూనియన్ బ్యాంకు సిద్ధంగా ఉందని తెలిపారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త*

దేవి శరన్నరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని జమ్మిచెట్టు వద్ద కొలువుదీరిన అమ్మవారి మండపంలో గ్రామానికి చెందిన చిరుమర్తి గోపాల్ గౌరమ్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ జమ్మిచెట్టు వద్దే కొలువున్న అమ్మవారి వద్ద పూజలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు.కార్యక్రమంలో ఉత్సవాల నిర్వహణ కమిటి సభ్యులు, భవానీ మాలాధరులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సౌకర్యం కోసం కృషి చేస్తాం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రయాణికుల సౌకర్యం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ప్రయాణికుల సౌకర్యం కోసం ధర్మపురి నుండి హైదరాబాద్‌కు రాత్రి వేళలో ప్రతిరోజు వెళ్లే ఎసీ బస్సును శుక్రవారం స్థానిక బస్‌స్టేషన్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నుండి ప్రతిరోజు రాత్రి 11.30 గంటలకు ఇట్టి ఎసి బస్సు బయలుదేరుతుందని ఉదయం 5 గంటలకు హైదరాబాద్‌కు చేరు తుందని అలాగే హైదరాబాద్ నుండి ప్రతి రోజు రాత్రివేళలో 11.30కు బయలుదేరి ఉదయం 5 గంటలకు ధర్మపురికి చేరుతుందని పేర్కొన్నారు. ఇట్టి బస్సును ప్రారంభించినందుకు సంతోషంగా ఉందని, ధర్మపురి, హైదరాబాద్‌ల మధ్య ప్రయాణించే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ధర్మపురి ప్రాంత ప్రజల కోసం ఇట్టిబస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరగానే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ధర్మపురిలో బస్సు డిపో ఏర్పాటు కోసం తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిఎం సునీత, తహశీల్దార్ కృష్ణచైతన్య, కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, కటారి శ్రీనివాస్, చిలుముల లక్ష్మణ్, జక్కు రవీంధర్, చీపురిశెట్టి రాజేష్, సుముఖ్, రంగు అశోక్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని తుంగూర్ గ్రామంలోపలు వీధిలలో బతుకమ్మ బావిల వద్ద తదితర ప్రాంతాలలో మహిళలు బతుకమ్మలతో ఆటపాటలు డిజె సౌండ్‌లతో చప్పట్లతో పోయి రావమ్మ బతుకమ్మ మళ్లీ రావమ్మ బతుకమ్మ అంటూ పాటలు పాడుతూ ఆడారు. గోదావరి తీర ప్రాంతాలలో తుంగూర్ గ్రామంలో బతుకమ్మ చెరువులో ఆనందంతో ఆటపాటలతో నిమజ్జనం చేసి ఆ నీటిని అక్షింతలుగా చల్లుకొని మహిళలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా ప్రసాదాలు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మహిళలందరికీ బతుకమ్మ ఆడుకోవడానికి ఏర్పాట్లు చేయడంతో పాటు చెరువు పైన వీధి దీపాల ఏర్పాటు అమ్మవారి దారిలో కాంతివంతమైన లైటులతో ఆకర్షవంతంగా ఏర్పాట్లు చేసి అందరి మనసులో దోచుకున్నారు. గ్రామ మహిళా మణులు ప్రజలందరూ ప్రత్యేకంగా ఏర్పాట్లు చూసినటువంటి మాజీ నాయకులకు ప్రత్యేక అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## యక్షగాన నాటక ప్రదర్శన

చిన్నగూడూరు, అక్టోబర్11, ప్రభాతవార్త

సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి చంద్రహాస చర్సిత నాటకాన్ని ప్రదర్శించారు. కనమరుగవుతున్న కళలను భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి గ్రామంలోని రామాలయంలో మండలకేంద్రంలోని కళాబృందంచే ఈ నాటక ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని పెద్దలు, దాతల సహకారంతో ఈ నాటకాన్ని ప్రదర్శించినట్లు నిర్వహకులు తెలిపారు. ఇందులో జక్కి వీరన్న, చంద్రయ్య, గాడిపెల్లి యాదగిరి, శ్రీను, రవి, జగన్‌లు వేషాధారణతో ప్రజలను ఆకట్టుకున్నారు. ప్రజలు చంద్రహాస చరిత్ర నాటకాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో జక్కి నాగేశ్వర్‌రావు, దుంపల శ్రీను, మండల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డికొమురయ్య విగ్రహప్రతిష్టకు భూమిపూజ

గూడూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త

గూడూరులో కురుమసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ రైతాంగ సాయుధపోరాట ఉద్యమంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టకు శుక్రవారం భూమి పూజ చేసారు. పట్టణంలోని జాతీయ రహదారి నుండి గొల్లగూడెం గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన ఈ విగ్రహం ఏర్పాటు చేసేందుకు కురుమ సంఘం ఉపక్రమించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా కురుమసంఘం అధ్యక్షుడు చీర అశోక్ శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య పోరాట స్పూర్తిని నేటి తరానికి తెలియజేసే ఉద్దేశ్యంతోనే స్థానిక కురుమ ప్రముఖుల సహకారంతో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## దుర్గామాతను దర్శించుకున్న నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద శుక్రవారం నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ జడ్పిటిసి నాగం కుమార్, నీటి పారుదల శాఖ విశ్రాంత ఎస్ఈ ఉప్పుగట్టి గోవింద రావు దంపతులు, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ తదితరులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు బొజ్జ మల్లేశం, సురేందర్ రావు, నాగరాజు, బొల్లిపెల్లి చిరంజీవి, దుర్గామాత నిర్వహకులు పాల్గొన్నారు.

## దసరా పండుగను ఇంటి వద్దనే కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలి

**- విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతాం**

**- మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు**


**- చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు**

చందుర్తి, ప్రభాతవార్త.

దసరా పండుగను ఇంటి వద్దనే కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి సర్కిల్ పరిధిలోని చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నేడు దసరా సందర్భంగా విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతామని తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని, ఎవరూ కూడా మద్యం తాగి వాహనాలు నడుపరాదని, అలాగే తప్పనిసరిగా హెల్మెట్ ధరించచి ద్విచక్ర వాహనం నడపవలెనని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారుల యొక ్క వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, వారి యొక్క డ్రైవింగ్ లైసెన్స్‌లను కూడా రద్దు చేయడం జరుగుతుందని, భారీ జరిమానా, జైలు శిక్ష ఉంటుందని, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు.

## వైభవంగా చండీ హోమం

ధర్మపురి,ప్రభాతవార్త :



దసరా నవరాత్రోత్సవాల్లో భాగంగా స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయ,ప్రాంగణంలోని అమ్మవారికి, నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు శుక్రవారం వేర్వేరుగా చండీ హోమాలను నిర్వహించారు. ఉదయం నెలలో అర్చకులు, వేద పండితులు కలశ స్థాపన, విశ్వక్షేన పూజలు, దీపారాధన తదితర పూజలు నిర్వహించారు. అనంతరం చండీ హోమం, బలిహరణ, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించగా, నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు.

# వేములవాడ వార్త

## బిజెపి ఎడ్ల బండ్ల ప్రదర్శన

వేములవాడ, ప్రభాతవార్త.



దసరా పండుగను పురస్కరించుకొని శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఎడ్ల బండ్ల ప్రదర్శన చేపట్టారు. ఆలయం ముందు నుంచి ప్రారంభమైన ఎడ్ల బండ్ల ర్యాలీ మహాలక్ష్మి ఆలయ సమీపంలోని జంబి గద్దె వరకు కొనసాగింది. దాదాపు 20 వరకు ఎడ్ల బండ్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీకి అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం లభించింది. ప్రతి సంవత్సరం దసరా రోజున బిజెపి ఆధ్వర్యంలో నాయకులు కాషాయ దుస్తులు ధరించి, ఎడ్ల బండ్ల ప్రదర్శనలో పాల్గొం టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుమ్మరి శంకర్, రేగుల మల్లి కార్జున్, గోపు బాలరాజు, బండ మల్లేశం, నాయకులు, కార్యకర్తలున్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



దుర్గాదేవి నవరాత్రుత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని భగవంతు రావు నగర్‌లో అమ్మ భవాని ఉత్సవ కమిటీ, బిజిఆర్ యూత్, సుభాష్ నగర్‌లోని శ్రీ దేవి మహంకాళి యూత్, రామమందిర్ వీధిలో రామమందిర్ బాయ్స్ యూత్, శాస్త్రి నగర్‌లో, వాసవి నగర్‌లో లవ్లీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రుత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని వేడుకున్నారు.

## అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గామాత

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గామాతకు శుక్రవారం రాత్రి పట్టు వస్త్రాలను సమర్పించారు. సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, నాయకులు డిష్ రాజు, సిర్రం తిరుపతి, సిరికొండ శ్రీనివాస్ తదితరులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# మహిషాసుర మర్ధిని అవతరాంలో ఘనంగా పూజలు

నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం మహిషాసుర మర్ధిని అవతారంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ నియోజకవర్గం వార్డులోని ప్రజలందరు సకల జనులు సౌభ్యాగంగా అష్టశ్వర్యాలతో విద్యబుద్ధితో ఉద్యోగ సమృద్ధి పాడిపంటలతో సకల జనులు ఆనందంగా సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మతల్లి మహిళ ఉత్సవ కమిటీ వేదపండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే నిర్వహించారు. తదనంతరం ముదిరాజ్‌కుల పెద్దలు వరంగల్ రోడ్డులోని పెద్దమ ఆలయంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఆ కార్యక్రమాన్ని ప్రారంభించి ఇలాంటి భక్తి భావనతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి కొనసాగించడం చాలా ఆనందకరం శుభదాయకరమని కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు పోలబోయిన మురళీధర్, ముత్యాల సతీష్, దండు రాజు, ఎదురబోయిన రామస్వామి, జినుకుల రాజు, లక్కల నరేందర్, గుట్ట రత్నం వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రభీత, ప్రవీణ్, రావిళ్ల పద్మజా, తాళ్లపల్లి కళ్యాణి, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, అదర్‌సండే రమాదేవి, కొలిమెర్ల రాదిక, వలుస శారద కోల పద్మ, పోతులూరి విజయలక్ష్మి, బిట్ల రమ్య, వేముల సునిత, పామునూరి స్వరూప రాళ్లబండి సరోజన సూత్రపు సరిత, రావుల స్వరూప, పోశాల కవిత, ద్యాగల ప్రియాంక, దేశిని సంఘవి, మామిడాల సరోజన తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత

ఖానాపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని బుదరావుపేట గ్రామానికి చెందిన చాగంటి రాజేందర్ గత కొన్ని రోజుల క్రితం మృతిచెందగా వారి కుటుంబం కడు పేదరికంలో ఉండగా వారికి తన మిత్రులు ఎస్సెస్సీ 2002-2003 వ సంవత్సరానికి చెందిన వారు రూ.18516 రూపాయలను ఆర్థిక సాయం అందించారు.

## ప్రజాబందువు రతన్‌టాటాకి శ్రద్ధాంజలి ఘటించిన బట్టల వర్తక సంఘం

నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణ బట్టల వర్తక సంఘం ఆధ్వర్యంలో ప్రజా బంధువు రతన్‌టాటాకి అధ్యక్షులు కూచన రవీందర్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాటా అంటేనే ట్రస్ట్, విలువలతో కూడిన వ్యాపారం చేస్తూ వ్యాపారం అంటే కేవలం ఆదాయం మాత్రమే కాదని అభిమానం ఆత్మీయత అని నిరూపిస్తూ భారతీయుల గుండెల్లో చెరగని ముద్రవేసిన గొప్ప వ్యాపారవేత్త నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం, దేశం సంకట స్థితిలో ఉన్నప్పుడు అన్ని మరిచి ఆపన్న హస్తాన్ని అందించే అచంచల దేశభక్తుడు. తన పేరులో మాత్రమే రత్నం కాదు తానే ఓ మేలి రత్నం. రోజు శాశ్వతంగా నిజమైన రత్నంను మనం కోల్పోయాము. భారతదేశము ఎప్పటికి మర్చిపోలేని దిగ్గనం రతన్‌టాటా అన్నారు. పేద మధ్యతరతి వాళ్ల కష్టాలను దూరం చేయడమే వ్యాసారమని, ఆదాయం కంటే ఆత్మ సంతృప్తి గొప్పదని నమ్మే మంచి మనసుతో కొట్లాడి భారతీయుల హృదయాలను దోచుకొని గొప్ప లాభాన్ని సంపాదించి ఆ భగవంతుడే ఆశర్చర్యపోయే ప్రేమాభిమానాల మూటలు వెంటబెట్టుకొని వెళ్లిన సిసలైన భారతరత్నం టాటా అని అన్నారు.వారికీ కన్నీటి వీడ్కోలు పలకడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బింగి ఉపేందర్, సామల సత్యం, బాల్నె జగన్, అపరాదపు కమల్, బింగి నరేష్, అపరాదపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ అర్చన పూజ

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో శుక్రవారం కుంకుమ అర్చన పూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. పూజారి గణేష్ శాస్త్రి ఆధ్వర్యంలో చేపట్టిన కుంకుమార్చన పూజకు మహిళలు తరలివచ్చి దుర్గామాతను దర్శించుకున్నారు. పిల్లా పాపలతో కుటుంబ సభ్యులంతా చల్లంగా ఉండాలంటూ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తూటి పావని, మహిళలు పాల్గొన్నారు.



## దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

నల్లబెల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



నేడు జరిగే దసరా ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నల్లబెల్లి గ్రామ ప్రజలకు స్థానిక తహసీల్దార్ ప్రత్యేకాధికారి ముప్పు కృష్ణ, నర్సంపేట గ్రామీణ సిఐ సాయిరమణ సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ముప్పు కృష్ణ అధ్యక్షతన గ్రామాభివృద్ధి కమిటి పాలకవర్గంతో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలతో తహసీల్దార్, గ్రామీణ సిఐ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రామీణ సిఐలు మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంత వాతావరణ నెలకొనే విధంగా మన సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా నిర్వహించుకునే పండుగలు స్నేహ సంబంధాలతోనే జరుపుకోవాలని సమాజంలోని ప్రజలకు సమస్యలు సృష్టించే విధంగా ఘర్షణలు అలజడులు చేయరాదని ఆయన సూచించారు. దసరా వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడిన అటు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు, విపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని హెచ్చరించారు. యువత పక్కదారికి వెళ్లకుండా క్రమశిక్షణతో మెదిలి దసరా సంబురాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. కావాలని ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తే పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారం పోలీసులు మర్యాదలు తప్పవని, చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులను వివిధ పార్టీ నాయకులను, తహసీల్దార్, సిఐ సమన్వయ పరిచి శాంతియుత వాతావరణంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌బాబు, గ్రామస్తులు, గ్రామాభివృద్ధి కమిటీ పాలకమండలి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మల్లయ్య మృతి చెందడం విచారకరం

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభ్రాతవార్త



మండల మల్లయ్య అకాల మరణం చెందడం విషాదకరమని మాజీ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన మండల మల్లయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, మృతదేశంపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిత్యం వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాదించే మల్లయ్య ఇలా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు.

## బాలుడి ప్రాణాలు కాపాడిన మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్

### -స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సన్మానం

నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



నర్సంపేట మున్సిపాలిటీ శానీటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు రాత్రి అంగడి సెంటర్‌లో జరుగుతున్న బతుకమ్మ ఉత్సవాల్లో తన విధులు నిర్వహిస్తున్న క్రమంలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న సమయంలో కాలువలో నీల్లు నిండుగా ఉన్నాయి. అనుకోకుండా అటుపక్కన ఒక బాలుడు ఆ కాలువ లోతులో పడి మునిగిపోయి చేతులు పైకి ఉండటం చూసిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు వెంటనే కాలువలో దూకి బాలుడి ప్రాణాలను రక్షించాడు. విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సంస్థల బాధ్యులు వారిని మున్సిపల్ ఆఫీసులో ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ ఎన్ఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తొగరు దేవేందర్, పాలడుగుల నాగరాజు, మున్సిపల్ ఉద్యోగులు, అశోక్ కుమార్, నరసింహస్వామి, సదయ్య, కాట శ్రీనివాస్, రవీందర్, బాబు, కర్ణాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుగ్గొండిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

దుగ్గొండి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



దుగ్గొండి మండల కేంద్రంలో, తిమ్మంపేట శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిశాసుర వర్ధిని అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. భక్తులు అంగరంగ వైభవంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజలు రాము, భరద్వాజ్, కడివెండి శివశర్మ, భక్తులు రాజేష్, అజయ్, పవన్, భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల దీవెనలే ప్రజలకు రక్షణ కవచం : ఎంపి కావ్య

నెల్లికుదురు, అక్టోబర్ 11,ప్రభాతవార్త

గ్రామపొలిమెర్లలో ఉండి గ్రామాలను,గ్రామ ప్రజలను చల్లంగా చూసే చల్లని తల్లుల దీవెనలే ప్రజలకు రక్షణ కవచం అని వరంగల్ ఎంపి కడియం కావ్య అన్నారు.శుక్రవారం మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో ఆమే మాతృమూర్తి కడియం వినయరాణి స్వగ్రామమైన ఎర్రబెల్లిగూడెంలో వారి సహోదరులు ఏర్పాటు చేసిన గ్రామదేవతల పండుగకు హాజరై ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చారిత్రాత్మకం

- పదేళ్లలో కేసీఆర్ విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించారు
- నాణ్యమైన విద్య అందించే ప్రయత్నం ఏనాడూ చేయలేదు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చారిత్రాత్మకమైందని, త్వరలోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా స్కూల్‌శంకుస్థాపన అని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ విద్యావ్యవస్థను పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టించారని విమర్శించారు. నాణ్యమైనవిద్యను పేద విద్యార్థులకు అందించే ప్రయత్నం ఏనాడూ చేయలేదని మండిపడ్డారు. ఒక్కరోజు కూడా



విద్యావ్యవస్థపై సమీక్ష నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ట్రిపుల్ ఐటీని సందర్శించిన కేటీఆర్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. గత ప్రభుత్వంలో సొంత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఎవరికి రాలేదన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో పార్టీ పదవులలో సింహభాగం మొదటి కాంగ్రెస్ నాయకులకే అన్నారు. గ్రూపు రాజకీయాలకు నియోజకవర్గంలో తావులేదని ఈసందర్భంగా కడియం స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థుల అభ్యున్నతికోసం కార్పోరేట్‌స్థాయి విద్యను అందించే దిశగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను రాష్ట్రవ్యాప్తంగా 28నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలియచేశారు. వీటిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలు కలిపి ఒకేచోట ఏర్పాటు చేయబోతున్నారని పేర్కొన్నారు. అన్నివర్గాల వారు కలిసి ఒకచోట ఓ కుటుంబంలో చదువుకునేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. కేవలం చదువుల పేరిట ఒత్తిడి సృష్టించే వాతావరణం కాకుండా క్రీడలు, వినోదం వంటివి విద్యార్థులకు అందిస్తామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో త్వరలో ఎంతో చారిత్రాత్మకమైన యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల శంకుస్థాపన కార్యక్రమాన్ని సీఎం చేతుల మీదుగా చేసుకోబోతున్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాలాభిషేకం చేశారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈపండగ అందరి కుటుంబాలలో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా దుర్గమ్మ వారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా గొప్ప మహోన్నత మైన వ్యక్తి

పాలకుర్తి, అక్టోబరు 11 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో వేలాది పరిశ్రమలు పెట్టి లక్షలాదిమంది ఉపాధినిస్తూ లక్షలాదిమందికి విజయం అందిస్తున్న మహోన్నతమైన వ్యక్తి కీర్తిశేషులు రతన్‌టాటా అని మహాత్మా హెల్పింగ్ అండ్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ అన్నారు. రాజీవ్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సమయంలో రతన్‌టాటా సేవలు ఎన్నటికీ మరువలేవని అన్నారు. ఆయన మరణం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు నిరుద్యోగ లోకానికి తీరని లోటు అన్నారు. రతన్‌టాటా జంతు ప్రేమికుడు, అజాత శత్రువు అంటూ ప్రజలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పోతుగంటి నర్సయ్య, వీరమళ్ల బాబయ్య,తమ్మి మధు, లింగయ్య, యువచైతన్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చీరలు, మెమోంటోలు అందచేసిన పొన్నాల నాగరాజు

రఘునాథపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలం మండలగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రతీ సంవత్సరం లాగే ఈసంవత్సరం కూడా ఆకర్షణీయంగా ఉన్న బతుకమ్మలను ఎంపికచేసి ఆ మహిళా సోదరీమణులకు మెమెంటోలు, చీరలను సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు బహుమతులు పంపిణీచేశారు. ప్రథమ బహుమతిని దుంప రేణుక, గాదె సిద్దెంకి వసంత, బోనాసి అరుణ, మడుపు గాయత్రి, ఉత్తపుఉమారాణి ఎంపికయ్యారు. ద్వితీయ బహుమతి పల్లపు అంజమ్మ, గాదె సిద్దెంకి హరిత, కొత్తపల్లి శోభ, పుప్పాల రమాదేవి, ద్యాగల సత్తెమ్మ బహుమతులు పొందారు. తృతీయ బహుమతి పల్లపు భాగ్య, గాదె సిద్దెంకి కవిత, బోనాసి ఎలేంద్ర, మడికంటి అరుణ, బోయిని కవిత, పొందారు. ఉత్తమ బతుకమ్మ పాటల గాయకురాలుగా మద్దెల బాలమణి, కొట్టె వెంకటమ్మ, గనిపాక యాదలక్ష్మీ, మడుపు దేవేంద్ర, ద్యాగల మల్లమ్మ బహుమతులు పొందారు. గత తొమ్మిదేళ్ల నుంచి బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ప్రతీ సందర్భంగా పొన్నాలనాగరాజు అందచేస్తున్నారు. ఉత్సవంలో పాల్గొన్న అందరికి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డెక్కిన జనగామ ఎంసీహెచ్ ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులు

- ఆరునెలలుగా జీతాలు లేక ఇబ్బందులు

జనగామ టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :



ఆరునెలల నుంచి చేస్తున్న పనికి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జనగామ ఎంసీహెచ్ ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులు రోడ్డెక్కారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోగల ఎంసీహెచ్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆరునెలల నుంచి జీతాలు రాకపోవడంతో ఆస్పత్రి ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నాచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రిలో గత మూడేళ్లుగా ఎంసీహెచ్ ఆస్పత్రిలో అరవైకి పైగా పారిశుధ్య కార్యక్రమంతోపాటు పలు పనులల్లో ఉద్యోగం చేస్తున్నామని, మూడేళ్లుగా జీతాలు సరిగా రావడంలేదని, కొంతమందికి మూడు నెలలనుంచి ఆరునెల నుంచి జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూడా కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదన్నారు. తెల్లవారితే దసరా పండుగ ఉంది కానీ ఇంతవరకు కూడా మాకు ఒక్కనెల జీతం కూడా వేయలేదన్నారు. తమ పిల్లలకు ఫీజులు కూడా కట్టుకోలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నామని, ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్‌ను తొలగించి సక్రమంగా జీతాలు ఇచ్చే కాంట్రాక్టర్‌ను పెట్టాలని ఈసందర్భంగా వారు డిమాండ్‌చేశారు. ఆస్పత్రిలో పారిశుధ్య కార్యక్రమంలో రోజువారీ పనులు చేసుకునే వారమని, పరిస్థితులను అర్థం చేసుకుని కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా కోరుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈవిషయమై కలెక్టర్‌కు కూడా వినతిపత్రం అందచేస్తామని ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తెలియచేశారు. కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## వీధికుక్కల దాడిలో విద్యార్థికి తీవ్రగాయాలు

జనగామ టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలో వీధికుక్కల దాడిలో చిన్నారి విద్యార్థి తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం సాయంత్రం నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన ఒకటవ తరగతి చదువుతున్న మాదంశెట్టి మహోన్నత్ (7) ఇంటిబయట ఆడుకుంటుండగా ఆకస్మాత్తుగా వీధికుక్కలు



దాడిచేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈసందర్భంగా వెంటనే కుటుంబ సభ్యులు మహోన్నత్‌ను చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. జనగామ పట్టణంలో అన్నివార్డులలో కూడా వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నా అధికారులు మాత్రం ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సాయంత్రం వేల అయ్యిందంటే చాలు చిన్నాపెద్దా బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. వీధులలో బైక్‌లపై వెళ్లేవారిని సైతం వదలకుండా వారివెంట పడుతుండడంతో భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే స్పందిస్తున్న అధికారులు ఆ తరువాత పట్టీపట్టనట్లు వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వీధులలో పదులసంఖ్యల్లో కుక్కలు స్వైర విహారంతో చిన్నారులను గాయపరుస్తుండడంపట్ల అధికారులు, ప్రజాప్రతి నిధుల పనితీరుపట్ల ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీధులలో సంచరిస్తూ చిన్నారులను గాయపరుస్తున్న వీధికుక్కలపట్ల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వీధి కుక్కలు, కోతుల దాడులను అరికట్టడంలో వైఫల్యం

జనగామటౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలో రోజురోజుకు గుంపులుగుంపులుగా పెరిగిపోతున్న కుక్కలు, కోతులతో జనగామ పట్టణ ప్రజలు భయం గుప్పిట నివసిస్తున్నారని, కుక్కలను, కోతులను నివారించడంలో మున్సిపల్ కమిషనర్ పూర్తిగా వైఫల్యం చెందారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలపై దాడిచేస్తున్నాయని, ఆ సమయంలో ఎవరైనా వాటిని నిరోధిస్తే తప్పా విడిచి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జనగామ పట్టణంలో ఏ వార్డులో చూసినా గుంపులు గుంపులుగా సంచరిస్తూ దాడులకు దిగబడుతున్నాయని వీటిని నిరోధించాలని ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మున్సిపాలిటీ పాలకమండలి పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ప్రజాసమస్యలు గాలికి వదిలేసి వారికి వచ్చే కమిషన్లపైనే దృష్టిపెడుతున్నారు తప్ప కుక్కలను కోతులను నివారించకపోవడం ఫలితంగా ప్రజలు జంతువుల బారినపడి బలవుతున్నారు. శుక్రవారం ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన మాదంశెట్టి రాము కుమారుడు మహోన్నత్ ఇంటిముందు సైకిల్ తొక్కుతుండగా కుక్కలు దాడిచేయడంపట్ల ఆందోళన వ్యక్తంచేశారు. మహోన్నత్‌కు ప్రభుత్వం మెరుగైన వైద్యచికిత్స అందించాలని ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. ఇప్పటికైనా జనగామ అదనపు కలెక్టర్‌గ పింకేష్‌కుమార్ జోక్యం చేసుకుని జనగామ పట్టణంలో కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.

# నూతన పోలింగ్ కేంద్రాలు రెండు ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** పోలింగ్ కేంద్రాల క్రమబద్దీకరణ తర్వాత జిల్లాలో వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో నూతనంగా రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం కలెక్టర్ చాంబర్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల ఉన్నాయని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్దీకరణ తర్వాత సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎటువంటి మార్పు లేవని మొత్తం 287 స్కూల్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండూ నూతన పోలింగ్ కేంద్రాల లోకేషన్ మారిందని అటు వివరాలను రాజకీయ పార్టీలకు తెలియజేస్తామని అన్నారు. ఓటరు జాబిత రూపకల్పనపై రాజకీయ పార్టీ ప్రతినిధులు దృష్టి సారించి అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటరు జాబిత విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. అభ్యంతరాలు నూతన ఓటరు నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.డిసెంబర్ 26వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6వరకు తుది ఓటరు జాబిత ప్రచురించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రమేష్ ,వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ప్రజాప్రతినిధులు కనకయ్య, సంపత్, అహ్మద్ ఖాన్, రహీం, శంకర్‌గౌడ్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లసం

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** క్రీడలతో మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా క్రికెట్ చాంపియన్ ట్రోఫీ శుక్రవారం ముగింపు కార్యక్రమం విజేతలకు ట్రోఫీ బహుమతులను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడ పోటీల నిర్వహణ వల మానసిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహ భావం పెరగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. క్రీడల అంటే ప్రత్యేక ఆసక్తితో వాలీబాల్ పోటీలలో పాల్గొని మంచి బహుమతులు సైతం సాధించానని అన్నారు. యువత కబడ్డీ కోకో వాలీబాల్ మొదలగు అన్ని రకాల క్రీడల వైపు ఆసక్తి చూపించాలని అన్నారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు సిఎం కృషి చేస్తున్నారు.2036 నాటికి ఒలంపిక్స్ నాటికి తెలంగాణ నుండి పతకాలు సాధించాలని ప్రభుత్వం క్రీడా జ్యోతి పాలసి తయారు చేస్తుందని అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటి ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఏఎంసి చైర్మన్ స్వరుప, సంగీతం శ్రీనివాస్,జిల్లా గ్రంథలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో.ప్రభాతవార్త :** దసరా పండుగను జిల్లా ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత పరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని,చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు.చట్టానికి విరుద్దంగా ఎవరైనా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దసరా పండుగను,దుర్గ నిమజ్జనను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీస్ వారికి సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జమ్మి చెట్టు పూజ,నరకాసుర వధ జరిగే జంబిగద్దె ప్రాంతాన్ని పరిశీలించి భద్రత పరంగా చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు సూచనలు చేశారు.ఎస్పీ వెంట డిఎస్పీ రఘుచందర్,ఎస్పి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీఖాన్,టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రూరల్ సిఐ కృష్ణారెడ్డి,ఎస్సై సదాకర్ ఉన్నారు.



# సద్దుల బతుకమ్మ సందర్భంగా సామాజిక సేవాలో పద్మశాలి యువత

**బీర్‌పూర్.ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సద్దుల బతుకమ్మ వేడుకలు సందర్బంగా కమల వినాయక పద్మశాలి యూత్ తరపున గ్రామ ఆడపడుచులకు తాగునీటి సౌకర్యం పద్మశాలి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.పద్మశాలి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.పద్మశాలి యూత్ అధ్యక్షులు భీమనాతి లవన్ ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించి ఆడపడుచులు అందరికీ బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులందరికీ మంచినీటిని అందజేశారు.పండుగ సందర్భంగా సామాజిక సేవ చేస్తున్న పద్మశాలి యూత్ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల గౌరవ అధ్యక్షులు మెరుగు రాజేశం,నర్సింహులపల్లి పద్మశాలి అధ్యక్షులు నర్మెట్ల సతీష్,యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎలిగేటి నరేష్,యువ వెల్ఫేర్ సభ్యులు వినయ్,పద్మశాలి యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# ప్రతి ఇంటా దసరా పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలి

**- గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ప్రతి డివిజన్‌లో జమ్మి మొక్క నాటే కార్యక్రమంను జయప్రదం చేయండి**

**- రామగుండం నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రతి ఇంటా దసరా పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. సకల జనులందరికీ ఈ సందర్భంగా ఆయన విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రజలందరూ కుటుంబ సమేతంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ, దసరా పండుగను నియోజక వర్గంలోని ప్రజలందరూ ప్రతి ఇంటా సంతోషంగా నిర్వహించుకోవాలని అన్నారు. అదేవిధంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా జోగినిపల్లి సంతోష్ రావు పిలుపు మేరకు రామగుండం నియోజక వర్గంలో ఊరూర, ప్రతి డివిజన్, వాడలో జమ్మి మొక్క నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రాజన్న ఆలయంలో వైభవంగా తెప్పోత్సవం

**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా తెప్పోత్సవం జరిగింది. శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో 8 రోజులుగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి ఆలయంలో లోపల నుంచి ధర్మగుండం వరకు పల్లకిలో తరించారు. పువ్వులతో అందంగా అలంకరించిన వాహనంపై ధర్మ గుండంలో తెప్పోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దుర్గామాతల దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణం విద్యానగర్‌లో గల శ్రీదుర్గా గాయత్రి మాత,వనదుర్గ అమ్మవారు గౌడ సంఘం అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్.వీరి వెంట కౌన్సిలర్ బద్దం లతజగన్మోహన్‌రెడ్డి,కుసరి అనిల్‌కుమార్,కాంగ్రెస్,సీనియర్ నాయకులు దయాల శంకర్,గాజుల రాజేందర్,అల్లల రమేష్‌రావు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మకాష్ నవదుర్గాను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

**జగిత్యాల బ్యూరో.ప్రభాతవార్త :** నకాశ్ నవదుర్గ దేవి సేవా సమితి శరన్నవరాత్రులు భాగంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్. వీరి వెంట కౌన్సిలర్స్ పంబాల రాము, మేక పద్మపవన్, నకాష్, నవదుర్గ సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



